# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 271 | శుక్రవారం 26-09 -2025 | పేజీలు : 12 | వెల-3




# ఇక ఏటా డీఎస్సీ

ఏడాదికో నోటిఫికేషన్ ఇస్తాం..

అందరూ పరీక్షలకు సిద్ధమవ్వండి: సీఎం

అవినీతి లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం

'బాబు ష్యూరిటీ- జాబు గ్యారంటీ' నిజమైంది


ప్రభుత్వంలోనే మెరుగైన సౌకర్యాలు, బోధన

సర్కారీ బడుల్లో 'నో అడ్మిషన్' బోర్డులుండాలి

పిల్లలకు విలువలతో కూడిన విద్య నేర్పండి

కొత్త టీచర్లకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

అనారోగ్యం కారణంగా హాజరుకాలేకపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, సెప్టెంబరు 25చీఫ్ బ్యూరో పల్లె వెలుగు** ఇక ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని, ఏడాదికో నోటిఫికేషన్ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఉద్యోగార్థులందరూ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన 15,941 మందికి గురువారం అమరావతిలో నిర్వహించిన సభలో సీఎం చంద్రబాబు, అధికారులు నియామక పత్రాలు అందించారు. సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. 'అసాధ్యమనుకున్న పనిని ఏడాదిలోగా పూర్తిచేసి నియామక పత్రాలు ఇప్పించిన ఘనత మంత్రి లోకేశ్‌దే. ఉద్యోగం కోసం ఒక్క అభ్యర్థి కూడా ఎవ్వరికీ డబ్బులు ఇచ్చే అవసరం లేకుండా నియామక ప్రక్రియను లోకేశ్, ఆయన బృందం పారదర్శకంగా చేపట్టారు. మంత్రుల దగ్గర నుంచి దీన్నే

-మిగతా 2లో

# విగ్గు, పెగ్గు కాదు... సిగ్గుండాలి!



## బాలకృష్ణపై యాంకర్ శ్యామల ఘాటు వ్యాఖ్యలు

టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల ఆగ్రహం

వైఎస్ జగన్‌ను "సైకో" అనడాన్ని తీవ్రంగా ఖండించిన శ్యామల

గతంలో వైఎస్సార్ చేసిన సహాయాన్ని బాలయ్య మరిచిపోయారంటూ విమర్శ

ఇంట్లో కాల్పుల ఘటనలో వైఎస్సార్ ఆదుకున్నారంటూ స్పష్టీకరణ

బసవతారకం ఆసుపత్రి బకాయిలు చెల్లించింది జగన్ ప్రభుత్వమేనని వెల్లడి

2లో

## హర్యానాలో ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కవిత



ప్రాంతీయ పార్టీలకే తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందన్న కవిత

రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందన్న కవిత

2లో

# రైతు సమస్యలపై నేడు సీఎంకు షర్మిల వినతిపత్రం



రైతు సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి వినతిపత్రం అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటనను ఆమె విడుదల చేశారు. శుక్రవారం మధ్యాహ్నం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో 'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అన్నదాతల ఆక్రందనలపై కూటమి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల గురించి కాంగ్రెస్ నేతలతో చర్చించాక .. సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళతామని తెలిపారు.

## తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు నాయుడు



ఇరువురికి స్వామి వారి ప్రసాదాలు అందజేసిన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు గారు, ఈవో అనిల్ కుమార్ గారు. అనంతరం భక్తుల వసతి సౌకర్యం కోసం నూతనంగా నిర్మించిన పిలిగ్రిమ్స్ అమ్మెనిటీస్ కాంప్లెక్స్-5ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారా లోకేష్, ఆనం, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు.

## 365 కోట్లతో 6 ఫిషింగ్ హార్బర్లు: జనార్ధనరెడ్డి



రాష్ట్రంలో ఆరు ఫిషింగ్ హార్బర్లను ఫేజ్-2లో నిర్మిస్తామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 365 కోట్లు వరకూ ఇస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి చెప్పారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలో నౌకా నిర్మాణ పరిశ్రమలకు

## తెలంగాణలో భారీ వర్షాలు.. కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి

అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన

2లో

## స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.. హైకోర్టు




జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం

కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్

ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు

2లో




మున్సిపల్ ఎన్నికలు జరిగేలోగా ఓటరు జాబితాను సరిచేస్తారా..? పాత జాబితాతోనే ముందుకు వెళతారా..? అన్న చర్చ మొదలైంది. గెలుపే ధ్యేయంగా గత ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఓటరు జాబితాను ఇష్టారాజ్యంగా మార్పించారు.

పురం ఓటర్లతో ఆడుకున్న వైసీపీ

గెలుపే ధ్యేయంగా జాబితా మార్పిడి


దూర ప్రాంత పోలింగ్ కేంద్రాల్లో పేర్లు

మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి భారీ నష్టం

## ఎస్సీలకు మూడు జడ్పీటీసీ స్థానాలు.. జడ్పీ చైర్మన్ ఎస్సీలకు కేటాయిస్తే ఆ 3మండలాల నుంచే పోటీ..

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కాగా, పెద్దపల్లి జిల్లా చైర్మన్ పదవి ఏ వర్గానికి దక్కనున్నదనే ఉత్కంఠ మొదలయ్యింది. ఇవేగాకుండా సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు ఏ వర్గానికి చెందిన వారికి రిజర్వు అయ్యాయనే విషయమై రాజకీయ వర్గాల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతున్నది. జిల్లాలో గల ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లకు స్పందించి

-మిగతా 2లో




## ఐటీడీఏల్లో ఖాళీలను భర్తీ చేస్తాం



ఏపీపీఎస్సీ, డీఎస్సీ ద్వారా నియామకాలు: మంత్రి సంధ్యారాణి

# జడ్పీ చైర్మన్ పదవిపై ఉత్కంఠ!

-మొదటి పేజీ తరువాయి

ఈనెల 24వ తేదీన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనంపై కూడా జిల్లాలో చర్చ జరుగుతున్నది. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేస్తున్న ద ృష్ట్యా పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఏ వర్గానికి దక్కుతుందనే చర్చ జరుగుతున్నది. 2019లో జరిగిన ఎన్నికల్లో చైర్మన్ స్థానం బీసీ జనరల్‌కు కేటాయించగా, ఈసారి ఎస్సీలకు గానీ, జనరల్‌కు గానీ కేటాయించాల్సి ఉంది. ఆ సమయంలో రాష్ట్రంలో గల 32జడ్పీల్లో 5సీట్లను ఎస్సీలకు కేటాయించారు. 16స్థానాలను జనరల్‌కు కేటాయించారు. జడ్పీచైర్మన్ల రిజర్వేషన్లను రాష్ట్రస్థాయిలో పంచాయతీరాజ్ కమిషనర్ ఖరారు చేయనున్నారు. 2011జనాభా లెక్కల ప్రకారం మండల, జిల్లా పరిషత్‌ల పరిధిలోని మొత్తం జనాభా, జిల్లా ఎస్సీల జనాభాతో లెక్కించగా వచ్చే శాతాన్ని పైనుంచి కిందకు వరుసక్రమంలో జిల్లాలను చేరుస్తారు. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేస్తుండడంతో మొదటి 5జిల్లాలను మినహాయించి ఆ తర్వాత 5జిల్లాల జడ్పీచైర్మన్ పదవులను ఎస్సీలకు కేటాయించనున్నారు. జిల్లాలో గ్రామీణప్రాంతాల్లో ఉన్న మొత్తం జనాభాలో ఎస్సీలు 19.14శాతం ఉన్నారు. ఎస్సీ జనాభాలో పెద్దపల్లి జిల్లా మొదటి 10స్థానాల్లో ఉంటే మాత్రం తప్పరిసరిగా ఎస్సీ వర్గాలకు చైర్మన్ పదవిని ఖరారు చేయనున్నారు. లేదంటే జనరల్‌కు కేటాయించే అవకాశాలున్నాయి.

**ఎస్సీలకు మూడు జడ్పీటీసీ స్థానాలు..** జిల్లాలో గల 13గ్రామీణ మండలాల్లో కోటా ప్రకారం 3స్థానాలను ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి రిజర్వు చేయనున్నారు. 2011జనాభా లెక్కల ప్రకారమే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తున్న ద ృష్ట్యా జిల్లాలో 3స్థానాలు రిజర్వు అవుతున్నాయి. జిల్లాలోని మంథని మండలంలో 29.42 శాతం, అంతర్గాం మండలంలో 26.62శాతం, ఎలిగేడు మండలంలో 24.85శాతం, పాలకుర్తి మండలంలో 22.82శాతం, జూలపల్లి మండలంలో 21శాతం, ధర్మారం మండలంలో 20.50శాతం, సుల్తానాబాద్ మండలంలో 20.31శాతం, పెద్దపల్లి మండలంలో 18.54శాతం, కాల్వశ్రీరాంపూర్ మండలంలో 17.52శాతం, రామగిరి మండలంలో 17.27శాతం, కమాన్‌పూర్ మండలంలో 16.22 శాతం, ఓదెల మండలంలో 16.21శాతం, ముత్తారం మండలంలో 12.55శాతం షెడ్యూల్ కులాలకు చెందిన వారి జనాభా ఉంది. 2019లో జరిగిన ఎన్నికల్లో మంథని, అంతర్గాం, ఎలిగేడు మండలాలను ఎస్సీ వర్గాలకు కేటాయించారు. ఈసారి ఆ వరుసలో పాలకుర్తి, జూలపల్లి, ధర్మారం మండలాల స్థానాలు ఎస్సీలకు రిజర్వు అవుతున్నాయి. అలాగే గత ఎన్నికల్లో ఎంపీపీ స్థానాల్లో మంథని, అంతర్గాం మండలాలను ఎస్సీ వర్గాలకు కేటాయించగా, ఈసారి ఎలిగేడు, పాలకుర్తి, జూలపల్లి, ధర్మారం మండలాలు ఎస్సీ వర్గాలకు కేటాయించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించినా, మొత్తంగా 50శాతానికి మించకుండా రిజర్వేషన్లు కల్పించినా కూడా ఎస్సీస్థానాల్లో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవు. కేవలం బీసీ, జనరల్ స్థానాలే అటు, ఇటుగా మారనున్నాయి.

**జడ్పీ చైర్మన్ ఎస్సీలకు కేటాయిస్తే ఆ 3మండలాల నుంచే పోటీ..**

జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వు చేస్తే మాత్రం పాలకుర్తి, జూలపల్లి, ధర్మారం మండలాల నుంచి గెలుపొందే జడ్పీటీసీల్లో ఎవరో ఒకరు జడ్పీ చైర్మన్ పదవిని దక్కించుకోనున్నారు. దీంతో ఈ మూడు స్థానాల్లో గట్టి పోటీ ఉంటుంది. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్, భారతీయ జనతాపార్టీలకు చెందిన నాయకులు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు తీవ్రంగా శ్రమించ నున్నారు. సాధారణంగా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు దక్కుతాయి. ఒకవేళ జడ్పీ చైర్మన్ పదవి జనరల్‌కు కేటాయిస్తే మంథని, అంతర్గాం, ఎలిగేడు, సుల్తానాబాద్, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం మండలాల నుంచి గెలుపొందే వాళ్లు జడ్పీ చైర్మన్ అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అయితే మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ద ృష్ట్యా జడ్పీ చైర్మన్ పదవిని మహిళలకు కేటాయిస్తే మహిళలకు చైర్మన్ పదవి దక్కనున్నది. జనరల్‌కు కేటాయిస్తే పురుషులతో పాటు మహిళలు కూడా చైర్మన్ అయ్యేందుకు అవకాశం ఉంది. ప్రభుత్వం అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించే వరకు ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది.

# ఇక ఏటా డీఎస్సీ

-మొదటి పేజీ తరువాయి







మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. వచ్చిన అవకాశాన్ని బాగా పనిచేసి నిరూపించుకున్నారు. 'బాబు ష్యూరిటీ– జాబు గ్యారంటీ' నెరవేరింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు భర్తీచేశాం. 15 ఏళ్లలో 14సార్లు డీఎస్సీ నిర్వహించి, 1,96,619 మందికి ఉద్యోగాలిచ్చాం. రాష్ట్రంలో చేతగాని ప్రతిపక్షం ఉంది. మంచి చేయలేరు. మంచి జరిగితే చూస్తూ సహకరించలేరు. డీఎస్సీని అడ్డుకోవాలని 106 కేసులు వేశారు. ఇవి ప్రైవేటు వారు వేసిన కేసులు కాదు. రాజకీయ ప్రయోజనాల కోసం వేశారు. ఒక్క కేసు కూడా నిలవకుండా సజావుగా డీఎస్సీ నిర్వహించిన లోకేశ్‌ను అభినందిస్తున్నా. 1998లో టీచర్ ఉద్యోగాలకు కౌన్సిలింగ్ విధానం తీసుకొచ్చాను. పోస్టింగుల కోసం రాజకీయ నాయకుల దగ్గరకు వెళ్లి పైరవీలు చేసేవాళ్లు. ఈ రోజు ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ చేస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. కుటుంబ వ్యవస్థను గౌరవించడం మన సంప్రదాయం. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచడం కోసం చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించాం. ఆయన రాసిన పుస్తకాలు మీరు ఉపయోగించుకోవాలి. పిల్లలకు విలువలతో కూడిన విద్య నేర్పాలి' అని సీఎం సూచించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**విద్యావ్యవస్థను నాశనం చేశారు** 'గత ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యావ్యవస్థకు శాపంగా మారింది. 10 లక్షల మంది పిల్లలు ప్రైవేటు బడులకు వెళ్లిపోయారు. డ్రాపవుట్లు పెరిగాయి. ప్రాథమిక విద్యను మాత ృభాషలోనే చదువుకోవాలి. ఇంగ్లీషు మీడియం అన్నారు. నేను పల్లెటూరిలో ప్రభుత్వ పాఠశాలలో తెలుగులో చదివాను. తెలుగు మీడియం చదివి ప్రపంచవ్యాప్తంగా సంపాదిస్తున్నారు. లేనిపోని సమస్యలు తెచ్చి విద్యావ్యవస్థను నాశనం చేశారు. నాడు–నేడులో రూ.7,876 కోట్ల విలువైన పనులు పూర్తికాలేదు. 21,151 స్కూళ్లలో బెంచీలు లేవు. వారి హయాంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య 8శాతం పడిపోయింది. కానీ ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చినందుకు గర్వంగా ఉంది. 'తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కోసం మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాం. 'మన బడి–మన భవిష్యత్' కింద బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాం. 'వన్ క్లాస్– వన్ టీచర్' విధానాన్ని 9,625 పాఠశాలల్లో ప్రారంభించాం. బదిలీ చట్టం తీసుకొచ్చి 72,886 బదిలీలు, 4,477 ప్రమోషన్లు పారదర్శకంగా చేశారు. ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. దీనికి విద్యాశాఖను అభినందిస్తున్నాను. తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలుంటే అంతమందికి రూ.15,000 చొప్పున ఇచ్చాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే పెట్టి పుస్తకాల భారం తప్పించారు. పుస్తకాలు, యూనిఫాంలు, బ్యాగులు సరైన సమయంలో ఇచ్చారు ప్రైవేటు కంటే ప్రభుత్వ స్కూళ్లలో మంచి సౌకర్యాలు ఉన్నాయి. మంచి టీచర్లు ఉన్నారు. ఈ రెండూ ఉన్నా కూడా నాయకత్వం లోపంతో వెనకబడుతున్నాం. కానీ, ఇప్పుడు లోకేశ్ రూపంలో మంచి నాయకత్వం వచ్చింది' అని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం కొత్త టీచర్లంతా వారి కర్తవ్య నిష్ట ప్రతిజ్ఞ చేశారు. కాగా, అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు హాజరు కాలేకపోయారు. ఉద్యోగ విధుల్లో చేరుతున్న కొత్త ఉపాధ్యాయులకు ఆయన ఓ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

**భారత్ విశ్వగురు కావాలి: మాధవ్** ప్రపంచంలో భారతదేశం విశ్వగురుగా మారాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆకాంక్షించారు. దానికి టీచర్లంతా సహకరించాలని కోరారు. కొత్త టీచర్లను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 150 రోజుల్లోనే భర్తీ ప్రక్రియ పూర్తిచేసిన లోకేశ్‌కు అభినందనలు తెలియజేశారు.



# సరిచేస్తారా..? సరిపెడతారా..?

మున్సిపాలిటీలోని ఓటర్లను అడ్డంగా చీల్చి.. ఒకే కుటుంబానికి చెందినవారిని వేర్వేరు వార్డులలో చేర్పించారు. స్థానిక ఎన్నికలు సమీపించడంతో ఇప్పుడైనా ఆ తప్పులను సరిదిద్దాలని పురం ఓటర్లు కోరుతున్నారు. నివసిస్తు న్న ప్రాంతాలకు దగ్గరలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో తమ పేర్లను చేర్చాలని విన్నవిస్తున్నారు.

2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సుమారు 10 వేల మంది ఓటర్లను వైసీపీ నాయకులు వార్డుల ప రిధిలో అటూ ఇటు మార్పించారు. దీంతో చాలా మంది అప్పట్లో ఓటుహక్కును వినియోగించుకోలేదు. ఇది వైసీపీ అభ్యర్థులకు బాగా కలిసొచ్చింది.

**ఎందరో బాధితులు..** హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ 2వ వార్డు పరిధిలోకి వస్తుంది. ఇక్కడి ఓటర్లలో చాలామందిని 3, 4 వార్డుల్లోకి బదిలీ చేశారు. దీంతో చౌడేశ్వరి కాలనీ నుంచి ఆర్టీసీ కాలనీలో ఉన్న పోలింగ్ కేంద్రానికి రావాలంటే 3 కి.మీ. ప్రయాణించాలి. అంత దూరం వెళ్లడం ఇష్టంలేక చాలా మంది వ ృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోలేదు. కోట ప్రాంతం 17వ వార్డు పరిధిలో ఉంది. ఇక్కడి ఓటర్లను రహమతపురం ప్రాంతానికి బదిలీ చేశారు. సిల్కు కాలనీలో ఉన్న కొంతమంది ఓటర్లను మోడల్ కాలనీ, శ్రీకంఠపురం ప్రాంతానికి మార్చారు. మరీ దారుణం ఏమిటంటే.. సడ్లపల్లిలో ఉన్న ఓటర్లను సింగిరెడ్డిపల్లి పోలింగ్ కేంద్రాలకు బదిలీ చేశారు. డీఆర్ కాలనీలో ఓ కుటుంబం నివసిస్తోంది. వారి ఇంట్లో పది ఓట్లు ఉన్నాయి. అందులో మూడు ఓట్లను సీపీఐ కాలనీకి, మరో మూడు ఓట్లు హస్నాబాద్‌కు, మిగిలిన నాలుగు ఓట్లను ఎస్‌డీజీఎస్ కళాశాలలోని పోలింగ్ కేంద్రానికి బదిలీ చేశారు. దీనివల్ల ఆ ఇంట్లో ఐదుగురు మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే.

**టీడీపీ టార్గెట్‌గా విభజన**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓటర్లను టార్గెట్ చేస్తూ, అప్పట్లో విభజన చేశారు. కొన్ని ఓట్లను రద్దు చేయించారు. మరికొన్ని ఓట్లను ఇతర వార్డుల్లోకి చేర్పించారు. పట్టణంలో 7వేల నుంచి 10వేల మంది ఓటర్లను దూర ప్రాంత పోలింగ్ కేంద్రాలకు బదిలీ చేశారని టీడీపీ నాయకులు అప్పట్లో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం వాటిని సరిదిద్దాలని కోరుతున్నారు. హిందూపురంలో ప్రస్తుతం 1,30,274 మంది ఓటర్లు ఉన్నారుఉ. ఇందులో పురుషులు 64,966 మంది, మహిళలు 65,294 మంది, ఇతరులు 14 మంది. మున్సిపాలిటీలో 38వార్డులు ఉన్నాయి.

## 365 కోట్లతో 6 ఫిషింగ్ హార్బర్లు: జనార్దనరెడ్డి

-మొదటి పేజీ తరువాయి

సంబంధించి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్, షిప్ బ్రేకింగ్ పరిశ్రమలను ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒకచోట షిప్ బిల్డింగ్ ఏర్పాట్లు చేయాలనే ఆలోచనలో ఉన్నామన్నారు. తొలుత బుడగట్లపాలెంలో రూ. 186 కోట్లలో షిప్ హార్బర్ నిర్మించాలని అంచనాల సిద్ధం చేశామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ఈశ్వరరావు మాట్లాడుతూ, నౌక నిర్మాణం, రిపేరు, బ్రేకింగ్ యూనిట్లు ఏపీలో ఒక్కటి కూడా లేదన్నారు. గతంలో ఏపీలో నౌకా నిర్మాణ పరిశ్రమ ఉండేదన్నారు. ఆ పరిశ్రమలతో కోట్ల ఆదాయం వస్తుందన్నారు. రాయితీలు ప్రకటిస్తే మంచి సంస్థలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. అనకాపల్లి ఎమ్మెల్యేల కొణతాల మాట్లాడుతూ, నౌకలకు సంబంధించి ఏపీలో విశాఖపట్నానికి కీలక స్థానం ఉందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నౌకా నిర్మాణ పరిశ్రమను నేవీలో కలిపేశారని చెప్పారు.

## ఐటీడీఏల్లో ఖాళీలను భర్తీ చేస్తాం

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోని పలు ఐటీడీఏల్లో మొత్తం 127 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రత్యక్ష నియామక పోస్టులను ఏపీపీఎస్సీ, డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి సంధ్యారాణి తెలిపారు. గురువారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో 2 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి వివరించారు. గత ఐదేళ్లులో ఒక్కరికీ పదోన్నతి కల్పించలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 19 మందికి పదోన్నతి ఇచ్చామన్నారు. ఐటీడీఏల్లో ఐఏఎస్ అధికారులను నియమించామన్నారు. కొత్తగా నియమించిన ఉపాధ్యాయ పోస్టుల కారణంగా ఎప్పటి నుంచో విద్యాబుద్ధులు నేర్పుతున్న కాంట్రాక్టు టీచర్లను తొలగించే ప్రతిపాదన ఏదీలేదని మంత్రి స్పష్టం చేశారు.

## తెలంగాణలో భారీ వర్షాలు.. కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైతే ఆయా చోట్ల లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, అలాగే ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బ ృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాగా, ఈ రోజు, రేపు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## నంది బజాజ్ అధినేత చింత సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు





**నంద్యాల పల్లె వెలుగు** నంద్యాల ప్రథమనంది దగ్గర గల నంది బజాజ్ షోరూం నందు చింత సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క జన్మదిన వేడుకలు తదానంతరం పలు సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నంది బజాజ్ అధినేత చింత సుదర్శన్ రెడ్డి గారికి స్టాఫ్ అందరు కలిసి జన్మదిన వేడుకలు తెలియజేయడం జరిగింది.

## స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.. హైకోర్టు



కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.

## కన్నాయిగూడెంలో ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సాహసం

**ఏడుగురు కాపరులను సురక్షితంగాకాపాడిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది**



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25 ( పల్లె వెలుగు** ములుగుజిల్లా కన్నాయిగూడెంలో జరిగిన సాహసోపేత రక్షణ చర్యలో ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు కలిసి ఏడుగురు కాపరులను సురక్షితంగా కాపాడారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవా, మనోజ్, దివ్య, లక్ష్మి, అడుమమ్మ, సంజీవ, నరేశ్ అనే కాపరులు పశువులను కాస్తూ సమీపంలోని హనుమంతుల వాగు దాటి వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా వాగు ఉద్ధ ృతి పెరగడంతో అవతల చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. రెస్క్యూ బ ృందం స్పీడ్ బోట్ తో సాహసోపేతంగా రక్షణ చర్యలు చేపట్టి, సురక్షితంగా వారిని అవతలి నుండి తీసుకువచ్చింది. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసుల కలిసి చేసిన చాకచక్యానికి స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## విగ్గు, పెగ్గు కాదు... సిగ్గుండాలి!:

టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలక ృష?పై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఉద్దేశించి "సైకో గాడు" అంటూ బాలక ృష? చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని హితవు పలికారు. గతంలో బాలక ృష?కు వైఎస్ కుటుంబం అండగా నిలిచిందని శ్యామల వెల్లడించారు. "మీ ఇంట్లో కాల్పుల ఘటన జరిగినప్పుడు, మిమ్మల్ని ఆ కేసు నుంచి కాపాడింది అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారు కాదా? ఆ విషయాన్ని ఇంత త్వరగా ఎలా మర్చిపోయారు?" అని ఆమె ప్రశ్నించారు. ఆపద సమయంలో ఆదుకున్న వారిని విమర్శించడం తగదని ఆమె అన్నారు. అంతేకాకుండా, వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బాలక ృష? ఛైర్మన్‌గా ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి సహాయం చేశారని తెలిపారు. "గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న కోట్ల రూపాయల ఆరోగ్యశ్రీ బకాయిలను జగన్ గారి ప్రభుత్వమే విడుదల చేసింది. ఆ విషయం మీకు గుర్తులేదా?" అని ఆమె నిలదీశారు. ఈ సందఠరేగా బాలక ృష?పై శ్యామల కొన్ని ఘాటైన వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. "నెత్తిన విగ్గు, చేతిలో పెగ్గు ఉంటే సరిపోదు, ఒంటికి కొంచెం సిగ్గు కూడా ఉండాలి" అంటూ ఆమె తీవ్రంగా విమర్శించారు. రాజకీయాల్లో ఉన్నవారు మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని శ్యామల పేర్కొన్నారు.

## హర్యానాలో ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్యానాలో అక్కడి ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డీ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ 112వ జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ, ప్రాంతీయ పార్టీలకే తమ తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇన్నేళ్లుగా పరిపాలన చేస్తున్నప్పటికీ హర్యానా ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఈ దేశంలో, హర్యానాలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని ఆమె మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందనే విశ్వాసం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. హర్యానా ప్రభుత్వం రైతులకు ఇచ్చే విద్యుత్ ద్వారా వారిపై తీవ్ర భారం మోపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అదే తెలంగాణలో కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఐఎన్ఎల్‌డీ అధినేత అభయ్ సింగ్ చౌతాలా రైతులకు హామీ ఇవ్వాలని కవిత వేదిక పైనుంచి సూచించారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పిలుపు

'స్వచ్ఛతా హీ సేవ'లో భాగంగా కర్నూలులో 'ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్ సాత్' కార్యక్రమం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, జిల్లాను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రజలకు పిలుపునిచ్చారు. 'స్వచ్ఛతా హీ సేవ 2025' కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్" అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కలెక్టర్ డా.సిరి ఈ సందర్భంగా తుంగభద్ర నది, సంకల్ బాగ్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వయంగా చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని సూచించారు. "చెత్తను కాలువల్లోను, రోడ్ల ప్రక్కన వేయకుండా, పారిశుద్ధ్య కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే అందజేయాలి. పరిశుభ్రమైన పరిసరాలు పర్యావరణ పరిరక్షణకు, వ్యాధుల నివారణకు ఎంతగానో దోహదపడతాయి" అని కలెక్టర్ తెలిపారు.తడి, పొడి చెత్తలను వేర్వేరుగా వేసుకునే విధంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆమె మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. పారిశుద్ధ్య కార్యక్రమాల సమయంలో తప్పనిసరిగా గ్లౌస్‌లు, మాస్క్‌లు ధరించాలని సూచించారు. వారికి పనిముట్లు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అంతేకాక, పారిశుద్ధ్య కార్మికులకు ఖచ్చితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని




ప్రజారోగ్య అధికారిని ఆదేశించారు. కార్మికులందరూ పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎస్ఈ శేష సాయి, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యాలకు హాజరైన వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి (సెప్టెంబర్ 25) జిల్లాలో జరిగిన వివాహ శుభకార్యాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి ముందుగా వెల్దుర్తి మండలం, బ్రహ్మగుండం గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం, బనగానపల్లె పట్టణంలో జరిగిన మరో వివాహ శుభకార్యానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు, ప్రజల వ్యక్తిగత శుభకార్యాల్లోనూ చురుకుగా పాల్గొంటూ, వారిలో ఒకరిగా మమేకం అయ్యేందుకు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానిక నాయకులు తెలిపారు.

# అక్టోబర్ 3 వ తేదీ భారత్ బంద్ ను విజయవంతం చేయాలి.

**పల్లె వెలుగు నంద్యాల.** అక్టోబర్ మూడవ తేదీన భారత్ బంద్ ను విజయవంతం చేయాలని మౌలానా అబ్దుల్లా రషాది, కన్వీనర్, శంశుల్ ఉలమా ఇమాముల సంఘం అధ్యక్షులు, ఎస్.ఎండి. అబులైస్, గౌరవాధ్యక్షులు, "నంద్యాల ముస్లిం జేఏసీ" ల అధ్యక్షతన అన్ని ప్రజా సంఘాల, మరియు జమాత్ ల సమావేశం స్థానిక దర్గ మస్జిద్ నందు జరిగింది. ఈ సందరరేగా వారు "అక్టోబర్ 3న భారత్ బంద్" పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం ముస్లింలకు ఇష్టం లేకున్నా వక్ఫ్ సవరణ చట్టం – 2025 ను, వారిపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నదని, దీనిని సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ 73 పిటిషన్లు దాఖలైన విషయం, ఇటీవల సుప్రీంకోర్టు తన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం మనందరికీ విదితమే.సుప్రీం కోర్టు వక్ఫ్ (సవరణ) చట్టం–2025పై ఇటీవల (సెప్టెంబర్ 15, 2025న) మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, చట్టం మొత్తాన్ని ఆపకుండా, కొన్ని ముఖ్యమైన నిబంధనలపై మాత్రమే స్టే ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులతో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ( ఏ ఐ ఎం పి ఎల్ బి) మరియు భారతదేశీయ ముస్లింలకు సంతృప్తి చెందలేదు కారణాలు ఇలా ఉన్నాయి:

**పూర్తి స్టే ఇవ్వక పోవడం.** ఏఐఎంబిఎల్బి ప్రకారం, చట్టం మొత్తం రద్దు చేయాలని లేదా పూర్తిగా ఆపాలని ఆయా సంస్థలు కోర్టును వేడుకున్నాయి. ఎందుకంటే, ఈ సవరణలు వక్ఫ్ఆస్తులను బలహీనపరచడానికి, స్వాధీనం చేసుకోవడానికి ఉద్దేశించినవని వారు భావిస్తున్నారు. కేవలం కొన్ని నిబంధనలపై మాత్రమే స్టే వచ్చినందున, ఇది "అసంపూర?ం మరియు అసంతృప్తికరం" అని ఏ ఐ ఎం పి ఎల్ బి అధికారికంగా ప్రకటించింది. కోర్టు తీర్పులో ఏ ఎస్ ఐ సర్వేలు (పురావస్తు శాఖ సర్వేలు) ద్వారా వక్ఫ్ ఆస్తులను నాన్–వక్ఫ్‌గా మార్చే అవకాశం మీద స్టే ఇవ్వకపోవడం, లిమిటేషన్ యాక్ట్‌ను తొలగించే మార్పులు "వక్ఫ్ సంస్థలు ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించినట్లు కోర్టు భావిస్తున్నట్లు కనిపిస్తోంది, ఇది మా కోసం సమస్యాత్మకం."



**మత స్వేచ్ఛ మరియు రాజ్యాంగ హక్కులు:** వక్ఫ్ ఇస్లాం మతంలో ముఖ్యమైన భాగం, ఇది ఆర్టికల్ 25, 26 (మత స్వేఛ్ఛ), 14, 15, 16, 300ఎ (సమానత్వం, ఆస్తి హక్కు)లకు విరుద్ధమని పిటిషన్లలో పేర్కొన్నారు. ట్రైబల్ ప్రాంతాల్లో ముస్లింలు వక్ఫ్ సృష్టించలేకపోవడం, మత సంబంధిత దానాలపై అస్పష్టతలు వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. "వక్ఫ్ ఇస్లామిక్ షరియా చట్టాలకు విరుద్ధమైన సవరణలు రాజ్యాంగానికి విరుద్ధం." కానీ ఏ ఐ ఎం పి ఎల్ బి మరియు విస్తృత ముస్లిం సమాజం "సేవ్ వక్ఫ్" పోరాటాన్ని కొనసాగిస్తూ, చట్టం ముస్లింలను "రెండవ తరగతి పౌరులుగా" మార్చడానికి ఉద్దేశించినదని వారు అభిప్రాయపడ్డారు. మధ్యంతర ఉత్తర్వులు కొంత ఉపశమనం కల్పించినా, చట్టం పూర్తిగా రద్దు కాకపోవడం, మిగిలిన నిబంధనలు వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ జోక్యంకు గురిచేస్తాయనే భయం ఏ ఐ ఎం పి ఎల్ బి మరియు ముస్లిం సమాజాన్ని సంతృప్తి చేయలేదు.

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ముస్లింలు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వక్ఫ్ బచావో ఆందోళనలో భాగంగా, తమ నిరసనను వ్యక్తం చేయడానికి, అక్టోబర్ 3వ తేదీన భారత్ బంద్ చేయబోతున్నారు. కావున ముస్లిం వ్యాపారస్తులు, వాణిజ్య సంస్థల అధిపతులు, మార్కెట్ వ్యాపారస్తులు, ఇతర వ్యాపారులు స్వఛరేదంగా తమ,తమ కార్యాలయాలను మూసివేసి అక్టోబర్ 3వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్వఛరేదంగా బంద్ నిర్వహించి దీనిని విజయవంతం చేయాలని, అన్ని ప్రజా సంఘాలకు రాజకీయ పార్టీలకు మరియు జమాత్ లకు వ్యాపారులకు "నంద్యాల ముస్లిం జేఏసీ" పిలుపునిచ్చిన్నది. ఈ కార్యక్రమంలో మౌలానా ముహమ్మద్ రహమతుల్లా రషాది, కాంగ్రెస్ మస్తాన్ కో కన్వీనర్, ఏ కె ఖాన్ గౌరవ సలహాదారు, ఎస్ డి పి ఐ ఏజాజ్ హుస్సేన్, ఆన్సర్ బాష, వెలేరే పార్టీ, అర్షద్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, వెజిటబుల్ మార్కెట్, సమీయుల్లా ఖాన్, జావిద్ ఆవాజ్, సయ్యద్ పి రసూల్, సయ్యద్ మొయిముద్దీన్ మంజు బాషా, జాకీఉల్లా, మౌలానా వాహిద్, డిఎస్ రసూల్, యునుస్, అయ్యుబ్, బొర్గుల్ అక్బర్, సఫ్దర్ అలీ ఖాన్, అబ్దుస్సామి,అబ్దుల్ మజీద్, కరీముల్లా, కరీం,తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన ముఖ్యం డా. మహేశ్వర్ ప్రసాద్

### విద్యార్థులు, గర్భవతులకు రక్తహీనతపై దృష్టి పెట్టాలని వైద్య సిబ్బందికి ఆదేశం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం (సెప్టెంబర్ 25) ఎన్‌సీడీ 4.0 పురోగతిపై రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమ (%=దీూఖ%) సమన్వయకర్త డాక్టర్. మహేశ్వర్ ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలతో జరిగిన ఈ భేటీలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు మరియు గరవేతులకు రక్తహీనత (అనీమియా)పై తప్పనిసరిగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని డాక్టర్ ప్రసాద్ ఆదేశించారు. రక్తహీనత కారణంగా అలసట, నీరసంతో పాటు, ప్రసూతి మరణాలు పెరగడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ఆర్‌బీఎస్‌కే సేవలు:** ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల ఆరోగ్యానికి ఆర్‌బీఎస్‌కే పూర్తి భరోసా కల్పిస్తుందని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలను మరియు వివిధ అనారోగ్య సమస్యలను గుర్తించడానికి ప్రతి పాఠశాలలో స్క్రీనింగ్ చేయాలని సూచించారు.మెరుగైన చికిత్స అవసరమైన విద్యార్థులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని, దీర్ఘకాలిక చికిత్సలకు కర్నూలు సర్వజన ఆసుపత్రిలోని ఓపి నంబర్ 43 – జిల్లా సత్వర కేంద్రానికి పంపించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. వెంకట ప్రవీణ్, జాహ్నవి (కంటి వైద్య నిపుణులు), మల్లికార్జున (ఆర్‌కేఎస్‌కే కన్సల్టెంట్) సహా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోనిలో స్వచ్ఛత హి సేవ

**పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.**

**కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి.**





**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 25** ఆదోని మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాడు తిమ్మారెడ్డి బస్టాండ్ సమీపంలో స్వఛతే హి సేవ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. పట్టణ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, చెత్తాచెదారం తొలగించే శ్రమదానం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొనగా, బీజేపీ నాయకుడు విట్టా రమేష్ కూడా సహకరించారు.ఈ సందరరేగా భూపాల్ చౌదరి మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఇది కేవలం ప్రచార కార్యక్రమం కాదు, ప్రజల్లో పరిశుభ్రతా స్ఫూర్తిని పెంపొందించే ప్రయత్నం అని పేర్కొన్నారు.మున్సిపల్ సిబ్బంది, కార్మికులు సమన్వయం చేయగా, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజా, రాజకీయ, అధికారుల సమన్వయంతో ఈ శ్రమదానం విజయవంతమైంది.



# రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి







**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6400 కోట్ల రూపాయలు విడుదల బకాయిలు చేయాలి.**

**డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం.**

**డి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ధనాపురం ఉదయ్.**

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 25** ఈరోజు ఆదోనిలో రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మిగనూరు సర్కిల్ నందు ధర్నా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కళాశాలలో చదువుతున్నారు. కానీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేని పరిస్థితి, రాష్ట్రం లో ఏర్పడింది.. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేకపోతే విద్యార్థులు చదువుకునేది ఎలా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే 6,400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని,అలాగే పీజీ చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి కు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వాలి అని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించేందుకు డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థుల అంత కలుపుకొని ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు నవీన్ మండల అధ్యక్షుడు వర్మ కిరణ్ సుకుమార్ సాయి రాజ్ కుమార్ చరణ్ తదితరులు కలవడం జరిగింది.

# నంద్యాల టౌన్ పబ్లిక్ టాయిలెట్ సమస్య పరిష్కరించే వరకు ఏ ఐ టి యు సి పోరాట ఆగదు .

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తలసమావేశం జరిగింది. ఈసమావేశానికి ఈశ్వరమ్మ అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు పి మురళీధర్ ఏఐటియుసి నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు , మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుశీలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్ పని చేస్తున్న వర్కర్లకు 5, 6,7 వేలు రూపాయలు ఇచ్చుకుంటూ లక్షల రూపాయల సంపాదించుకుంటూన పబ్లిక్ టాయిలెట్ కాంట్రాక్టర్ సంజకుమార్ ని తక్షణమే అతని యొక్క కాంట్రాక్ట్ ని రద్దుచేసికొని మున్సిపల్ అధికారులే స్వాధీన పరచుకోవాలని ఏఐటియుసి డిమాండ్ చేశారు. కార్మికులను రకరకాల వేదిస్తూ మహిళలని చూడకుండా నోటికి వచ్చిన విధంగా అసభ్యకరంగా మాట్లాడుతూ వాళ్ళ యొక్క సమస్యను అడిగినందుకు వారి యొక్క ఉద్యోగం తొలగించి మరింతగా




బాధపరుస్తూ ఇంకొక ఇలాగే ఎవరైనా చేస్తే మీ ఉద్యోగాలు కూడా తొలగిస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ సంజు కుమార్ ని చట్టమైన చర్యలు తీసుకోవాలని, పేద కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఈ సమావేశంలో లక్ష్మి, దేవమ్మ, జయమ్మ ,మద్దమ్మ, సుజాత, వెంకటసుబ్బమ్మ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవిగా అలంకారం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25 :** మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో గురువారం అమ్మవారు అన్నపూరా?దేవి రూపంలో సాక్షాత్కరించారు. శ్రీ ఓంకార పుణ్యక్షేత్రంలో అమ్మవారిని నవరాత్రుల సందరరేగా నాలుగవ రోజు ఓం శ్రీ అన్నపూరా?దేవి అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక రుద్ర అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు పూర్వకంచి శంకర్ ధర్మపత్ని శంకరమ్మలు పాల్గొన్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు.



# మత్తు వద్దు, భవిత ముఖ్యం: యువతకు డా. వేణుగోపాల్ పిలుపు

## వెల్దుర్తి ప్రభుత్వ కళాశాలలో డ్రగ్స్ వ్యసనంపై అవగాహన సదస్సు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని సెట్కూరు సీఈఓ డాక్టర్. కె. వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సిగరెట్, బీర్ వంటి అలవాట్లను యువత ఫ్యాషన్‌గా చూడటం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఇలాంటి దురాలవాట్లకు చిన్న వయసులోనే లోబడితే ఆదర్శవంతమైన జీవితాలను కోల్పోతారని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, యువత యొక్క బంగారు భవిష్యత్తును కూడా నాశనం చేస్తుందని, తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగులుస్తుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా బలహీనపరిచి, ప్రవర్తనను మారుస్తాయని, ఇది దేశ యువత భవిష్యత్తుకు పెద్ద ముప్పు అని డాక్టర్ వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ వ్యసనం నేరాలకు కూడా దారి తీస్తున్నందున, ప్రతి ఒక్కరూ దీని నిర్మూలనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




**సమాచారం ఇవ్వండి:** అబ్కారీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల అమ్మకాలు లేదా రవాణా గురించి తెలిస్తే, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇచ్చి సామాజిక బాధ్యతను నెరవేర్చాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, దురలవాట్లకు, అలాగే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు తో పాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# యాగంటి ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నంద్యాల జిల్లా, బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని ఈరోజు వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయన... శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకుని, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాటసాని రాంభూపాల్ రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత



## కమిషనర్ పి. విశ్వనాథ్ 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమానికి విశేష స్పందన: 41 ఫిర్యాదులు నమోదు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. గురువారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించారు.

**అభివృద్ధి పనులపై కమిషనర్ హామీ:** ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రహదారులు, డ్రైనేజీ కాలువల వంటి మౌలిక వసతుల కల్పన పనులను నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను సైతం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. వీధి దీపాల మరమ్మత్తులు నూరు శాతం పూర్తయ్యేలా చూస్తున్నామని, పారిశుద్ధ్య పనులను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు, వీలైనంత వరకు పగటిపూట నీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో ఉన్నత న్యాయస్థానం నుండి శాశ్వత పరిష్కారం కోసం ఆదేశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



**ప్రధాన ఫిర్యాదులు:** డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల్లో ప్రధానంగా రహదారుల నిర్మాణం/మరమ్మత్తులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుదల, వీధి దీపాల మరమ్మత్తులు, కుక్కల బెడద నివారణ, మున్సిపల్ స్థలాల కబ్జా వంటి సమస్యలు ఉన్నాయి. ఎఫ్‌సీఐ కాలనీ, పార్థసారథి నగర్, బికే సింగ్ అపార్ట్‌మెంట్ వద్ద, కృష?ప్రియ నగర్, వెంకటాద్రి నగర్, రామచంద్ర నగర్, అరుణా నగర్, షరీన్ నగర్, సంపత్ నగర్ వంటి ప్రాంతాల నుండి మౌలిక వసతుల కల్పనపై వినతులు వచ్చాయి. 4వ తరగతి కాలనీ, సంతోష్ నగర్, గణేష్ నగర్ లలో తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణంపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రేపు కర్నూలులో పట్టణ ప్రణాళిక సమస్యలపై 'ఓపెన్ ఫోరం'



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగర ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపించేందుకు వీలుగా శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పౌరుల సమస్యలకు సత్వర పరిష్కారం ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంపై ఈ ఫోరం దృష్టి సారిస్తుంది. ఎల్ఆర్ఎస్ (%ూ=ూ%), నిర్మాణ అనుమతులు వంటి మున్సిపల్ సేవలలో పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు తమ ఫిర్యాదులను నేరుగా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లవచ్చు.

**వేదిక, సమయం వివరాలు:** తేదీ: శుక్రవారం (రేపు) **సమయం:** ఉదయం 10 గంటలకు **వేదిక:** ఎస్‌బిఐ ఉద్యోగుల కాలనీ, మున్సిపల్ కౌన్సిల్ హాల్. పౌరుల ఫిర్యాదులను అక్కడికక్కడే నమోదు చేసి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశిస్తామని కమిషనర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. పౌరుల నుండి వచ్చే సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు వేగవంతమైన సేవలు అందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఈవీఎం గోదాము తనిఖీ: పటిష్టమైన నిఘా తప్పనిసరి – జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు) గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించే త్రైమాసిక తనిఖీలో భాగంగా, కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా, గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ?ంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పర్యవేక్షణ లోపం లేకుండా చూసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ మురళి, అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులుతెలుగు దేశం పార్టీ జనరల్ సెక్రటరీ ఎల్వీ ప్రసాద్, ఏపీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, బీజేపీ పార్టీ తరపున సాయి ప్రదీప్, వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో మరింత చురుకుగా పనిచేయండి: ఎస్పీ విక్రాంత్ పాటిల్



## పెండింగ్ కేసులు తగ్గించాలి, నేరాల అదుపునకు టెక్నాలజీ వినియోగించాలి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత చురుకుగా పనిచేస్తూ, పెండింగ్ కేసులను త్వరితగతిన తగ్గించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్) ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**కేసుల దర్యాప్తులో సాంకేతికత:** ప్రతి కేసు వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్ లో నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ ప్రాపర్టీ కేసులు మరియు హత్య కేసుల గురించి ఆరా తీశారు. కేసుల ఛేదనకు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలని, బేసిక్ పోలీసింగ్ పాటించాలని తెలిపారు. జీరో ఎఫ్ఐఆర్, ఈ-ఎఫ్ఐఆర్, ఈ-సాక్ష్య యాప్లను పూర్తి స్థాయిలో ఉపయోగించాలని ఆదేశించారు. త్వరలో ప్రతి సబ్ డివిజన్‌కు ఒక డాగ్ స్క్వాడ్ టీం, క్లూస్ టీంను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**మహిళల భద్రత, రౌడీ షీటర్లు:** మహిళలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించి, 60 రోజులలోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రాముఖ్యత ఉన్న కేసులను డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు స్వయంగా పర్యవేక్షించి, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఏదైనా సంఘటనలు జరిగే అవకాశం ఉన్నచోట పీడీ యాక్ట్లు నమోదు చేయాలన్నారు. సెప్టెంబర్ 29 నుండి నాలుగు వారాల పాటు రోడ్డు భద్రతా స్పెషల్ డ్రైవ్‌రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి వచ్చిన ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 26 వరకు నాలుగు వారాలపాటు రోడ్డు భద్రతపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.



**ప్రధాన అంశాలు:** నేషనల్ హైవే, స్టేట్ హైవేలలో రాంగ్ రూట్, రాంగ్ పార్కింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, నో హెల్మెట్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలి. తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు వాహనాలను నిలిపి, 'స్టాప్ వాష్ అండ్ గో' కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలు నివారించాలి స్పీడ్ బ్రేకర్ల వద్ద మార్కింగ్ లేకపోవడం, గుంతలు ఉన్నచోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఆ సమాచారాన్ని రోడ్డు రవాణా శాఖకు అందించి, వైట్ బార్డర్ మార్కింగ్, బ్లింకర్స్, రేడియం స్టిక్కర్స్ వేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**గస్తీ విధులు:** గస్తీ తిరిగేటప్పుడు మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల, అరెస్టు చేసిన నిందితుల వేలిముద్రలను సేకరించాలన్నారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు అలసత్వం వహించకుండా, సమాచారం అందినప్పుడు త్వరగా స్పందించి, వాహనాలను ఒకేచోట నిలపకుండా నిరంతరం మూవింగ్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. అనంతరం, గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఫార్మసిస్టు సుబ్బరావుకు సన్మానం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25 :** బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందరరేగా శాంతిరాం ఫార్మసీ కాలేజీలో గురువారం సుబ్బారావు ను సన్మానించారు. ఈ సందరరేగా ఫార్మసిస్టు విధులు సేవలను గురించి ఒక్కసారి గుర్తు చేసుకుందాం. మందులను సురక్షితంగా పంపిణీ చేయడానికి వాటిని ఎలా ఉపయోగించాలో రోగులకు సలహా ఇవ్వడానికి శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ నిపుణుడు ఫార్మసిస్టు. ఫార్మసిస్టులు మందుల తయారీ, చర్య విధానాలు, క్లినికల్ ఉపయోగం, దుష్ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి వాటి గురించి అవగాహన కలిగి ఉంటారు. ప్రెస్క్రిప్షన్ మందులను పంపిణీ చేయడంతో పాటు, ఓవర్ ది కౌంటర్ మందుల గురించి సలహా ఇస్తారు. టీకాలు వేయడం వంటి సేవలను కూడా అందిస్తారు. వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులను పంపిణీ చేస్తారు. మందులను ఎలా ఉపయోగించాలి? వాటి దుష్ప్రభావాలు ఏమిటి? ఇతర మందులతో ఎలా స్పందిస్తాయి అనే విషయాలపై కూడా రోగులకు సలహా ఇస్తారు. కొన్ని సందరాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం తోపాటు టీకాలు వేయడం వంటి సేవలను కూడా అందిస్తారు. రోగులకు చికిత్సకు సరైన మందులను ఎంచుకోవడానికి వైద్యులతో సంప్రదింపులు జరుపుతారు మందులను సురక్షితంగా నిలువ చేయడం తోపాటు నిర్వహించడం పంపిణీ చేయడం వంటివి ఫార్మసిస్టు యొక్క బాధ్యతలు. వైద్యులతో పాటు ఫార్మసిస్టులు ప్రజలకు సేవ చేయడంలో ముందంజలో ఉన్నారు. బీఫార్మసీ చేసిన వారికి సాఫ్ట్ వేర్ రంగంలో కూడా ఫార్మసిస్టులుగా అవకాశాలు వస్తున్నాయి. దీన్ని సద్వినియం చేసుకొని ఫార్మసిస్టులు ప్రజలకు మరింత సేవలు చేయాలని ఆశిద్దాం.




# ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగు, ఉర్దూ , హిందీ భాషల్లో నిర్వహించిన కవి సమ్మేళనం సమైక్యతకు నిదర్శనం



## – ప్రవక్త ముహమ్మద్ జీవితాంశాలు ఘనంగా ఆవిష్కరించిన కవులు.

**పల్లె వెలుగు నంద్యాల.** కారుణ్యమూర్తి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమూర్తి ముహమ్మద్ ప్రవక్త జీవనం అందరికీ ఆదర్శం. నంద్యాల జిల్లా ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం నవభారత్ హైస్కూల్లో మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలపై తెలుగు ,హిందీ, ఉర్దూ భాషల్లో కవి సమ్మేళనం నిర్వహించారు .జిల్లా అధ్యక్షుడు ఎం. ఎం.డి రఫీ మాట్లాడుతూ నేటి మానవాళి మహమ్మద్ ప్రవక్త ఆశయాలను ముందుకు తీసుకొని పోయి ,మంచి సమాజం వైపు మానవాళి నడవాలని ఆయన బోధనలు అందరూ తప్పక పాటించాలని కోరారు .జిల్లా ప్రధాన కార్యదర్శి మాబు బాషా మాట్లాడుతూ ప్రవక్త నిత్యంసమాజసేవలో గడుపుతూ ఆధ్యాత్మిక విషయాలను నిత్యం బోధిస్తూ,గతి తప్పిన మానవ సమాజాన్ని సన్మార్గంలో నడుపుటకు అల్లాహ్ పంపిన మార్గదర్శకుడు అని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ముస్లిం రచయితల సంఘం సమాజంలో అన్ని మతాల మధ్య సుహృదాహేలు సాహిత్యం ద్వారా పెంపొందించే కృషి చేస్తుందని, అలనాడు మహమ్మద్ ప్రవక్త సుగుణాలు, నడవడిక పై అందరు ప్రభావితులై ఇస్లాం వైపు ఆకర్షితులయ్యారని ప్రవక్త జీవనం అందరికీ ఆదర్శప్రాయం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాన వక్త గోస్పాడు మండలం విద్యాధికారి అబ్దుల్ కరీం మాట్లాడుతూ సమాజంలోని అందరి కష్టాలను తన కష్టాలుగా భావించి ఓర్పుతోనే దేన్నయినా సాధించవచ్చునని మనం ముందుగా ఆదర్శవ్యక్తులుగా జీవించాలని ప్రవక్తగారుతెలిపారని ఆయన వివరించారు . ఇరవై ఐదు మంది కవులు తమ కవితలు ద్వారా ప్రవక్త జీవిత చరిత్రను ఆవిష్కరించారు. కవులకు శాలువా కప్పి, పురస్కారా పత్రాన్ని ముఖ్య అతిథులు అబ్దుల్ కరీం, అబ్దుల్ సమద్, హుసేన్, ముస్లిం టీం ఘనంగా సత్కరించారు. నవ భారత్ హై స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ మాట్లాడుతూ అల్లాహ్ సూక్తులను మానవాళికి ప్రబోధించి దేవుని ఏకత్వం, ప్రవక్తతత్వం, ఇస్లాం గురించి ప్రజలకు వివరించి మహనీయమైన వ్యక్తిగా మహమ్మద్ ప్రవక్త కీర్తించబడ్డారని అని తెలియజేశారు. జిల్లాస్థాయి కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులుఉర్దూ కవులు ఉర్దూలో హిందీ కవులు హిందీలో తెలుగు కవులు తెలుగులో మహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని కవితా రూపంలోవినిపించారు .పాల్గొన్న కవులందరికీ ఘనంగా సన్మానం ,ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు సాహితీ వేత్తలు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తాం

## పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్

### రాష్ట్ర వ్యాప్తంగా రూల్స్‌కు విరుద్ధంగా ఇచ్చిన అనుమతులపై సమీక్షిస్తున్నాం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని గొల్లపిల్లి, మెట్టవలస, పనుకువలస, జి. సీతారామపురం, విజయరామాపురం గ్రామాల్లో 1149 ఎకరాలు, 81 సెంట్ల విస్తీర?ంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను ఏపీఐఐసీ అభివ ృద్ధి చేసిందన్నారు. ప్రస్తుతం 281 ఎకరాల 22 సెంట్ల విస్తీర?ంలో 127 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అవసరమైన విధంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎం.ఎస్.ఎంఈ పార్కు ఏర్పాటుచేస్తామన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, కోటక్కిలో 20 ఎకరాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కు అభివ ృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. త్వరలోనే బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను విజిట్ చేస్తామన్నారు. అక్కడ పరిస్థితిలు క్షేత్ర స్థాయిలో చూసి పరిశ్రమలు వచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకంటే ముందు దీనిపై రివ్యూ చేస్తామని మంత్రి టి.జి భరత్ సభలో తెలిపారు. ఇక పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నవారు డీపీఆర్‌కు అనుగుణంగా లేకపోతే అలాంటి వాటిపై ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. నిబంధనలు పక్కనపెట్టి గత ప్రభుత్వంలో ఎకరం 10 లక్షలకే ఇచ్చారని సభ్యులు చెబుతున్నారని.. అలాంటి వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిని క్యాన్సిల్ చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నవాటిని పరిశీలిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు ఉండదన్నారు. ఇక బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలు పెట్టేందుకు తగిన నీటి వసతిపై అధ్యయనం చేస్తామన్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించి పరిశ్రమలకు కావాల్సిన విధంగా అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇండస్ట్రియల్ పాలసీలు రూపొందించే విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఎంతో అధ్యయనం చేశామన్నారు. ప్రభుత్వం తరుపున మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా



యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ విషయంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. పరిశ్రమలు రావడం వల్ల వచ్చే ఉద్యోగావకాశాలపై కూడా ప్రభుత్వం ద ృష్టి పెట్టిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నామన్నారు. పరిశ్రమలకు ఎక్కువ ధరకు భూములు ఇస్తున్నారన్న అంశంపై మంత్రి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూముల రేట్లు నిర్ణయించడం జరుగుతుందన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
### పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**దొర్నిపాడుసెప్టెంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే మన పరిసరా పరిశుభ్రంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఆరోగ్యంగా ఉంటామని డిప్యూటీ ఎంపీడీఓ శివప్రసాద్ సూచించారు. గురువారం ఏక్ దిన్..ఏక్ గంట.. ఏక్ సాత్ స్వఛతే కార్యక్రమం నిర్వహించారు. ఈసందరరేగా సచివాలయ సిబ్బంది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలసిస్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టల్లోనే వేయాలన్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులకు సులభంగా ఉంటుందన్నారు. అలాగే వ్యర్థాల నుండి సంపద స ృష్టించడంతో పాటు తద్వారా మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ సాధ్యమవుతుందన్నారు.

## జగన్మాతా....నమోస్తుతి
### బాలత్రిపురసుందరీదేవీగా అమ్మవారు దర్శనం



**దొర్నిపాడుసెప్టెంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలయందుదసరా శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం అమ్మవారు బాలత్రిపురసుందరీదేవీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందరరేగా ఆర్యవైశ్యకమిటీ అధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు భోజన వసతి ఎర్పాటు చేశారు.

## జిల్లా సాధన కమిటీ ఏర్పాటు



**ఆదోని రూరల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 25** ఆదోని జిల్లా సాధన పోరాటం కోసం గురువారం ఆదోని జిల్లా కోసం పోరాడుతున్న అన్ని సంఘాలు కలిపి ఒక జేఏసీ గా ఏర్పాటు చేశారు. కన్వీనర్లుగా నూర్ అహ్మద్, కోదండ, గౌరవ సలహాదారులు గా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, నీలకంఠంప్ప,దస్తగిరి నాయుడు, ఆదినారాయణ రెడ్డి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యమ్ ఆర్ పి యస్ నాయకులు బాలస్వామి, దళిత సంఘాల నాయకులు కుంకునూరు వీరేష్, రంగన్న,ఆదోని జిల్లా సమితి ఆదోని మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్, డీయస్ యఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్, ఆర్ యస్ పి యఫ్ నాయకులు బాలు, బిడి యస్ యఫ్ రమేష్, గంగపుత్ర సంఘం ప్రకాష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రం పై దుర్గాదేవి చిత్రాలు
### -ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్





**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 24.పల్లె వెలుగు** :నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ దసరా నవరాత్రులు పురస్కరించుకొని మోదుగ ఆకు పై మోదుగ ఆకు అంటే విస్తరాకులకు ఉపయోగించే ఆకులు. అటువంటి ఒక మోదుగ ఆకు మీద ఆక్రాలిక్ పెయింటింగ్స్ తో చిన్న బ్రష్ ల ద్వారా 3గంటల సమయంలో అమ్మవారిని వివిధ రూపాలతో ఉహా చిత్రం వేశారు. ఈ చిత్రంలో కాళీక శక్తి మహిషాసురుడనే రాక్షసునితో భీకరమైన యుద్ధం చేసి వాన్ని త్రిశూలంతో సంహారిస్తున్నట్లు, భద్రకాళీ ఒక రాక్షసుని తల నరికి చేత్తో పట్టుకొని రౌద్రంగా చూస్తున్నట్లు, అమ్మ వారి వాహన మైన సింహం వీర గర్జన చేస్తున్నట్లు, అమ్మ వారి రౌద్ర రూపం, బీకరమైన యుద్ధం చూసి భూత పిశాచులు భయంతో పారిపోతున్నట్లు, మహిషాసురుని వదించిన తర్వాత అమ్మవారు తన శాంతమైన రూపంతో చిరునవ్వుతో భక్తులకు దీవిస్తున్నట్లు ఇలా దసరా పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి చిత్రం ద్వారా వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ దసరా పండుగ అంటే హిందువులకు ముఖ్యమైన పండుగ. దుర్గాదేవిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలతో అలంకరించి భక్తితో పూజిస్తారు. అందుకే దేవి నవరాత్రులు అని అంటారు. జగన్మాత అయిన దుర్గాదేవి ఈ నవరాత్రులలో అనేకమంది రాక్షసులతో పాటు మహిషాసురుడనే రాక్షసునితో భీకరమైన యుద్ధం చేసి వాన్ని వధించి విజయం పొందిన%ు% సందర్భంగా పదవ రోజు ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకొంటారు. అందుకే దీన్ని విజయదశమి అంటారు. చెడు పై మంచి గెలిచినా విజయం.ప్రతి సంవత్సరం దసరా నవరాత్రులల్లో జగన్మాత పై చిత్రాలు వేస్తూవుంటాను. ఈ సారి విస్తరాకులకు ఉపయోగించే ఒక మోదుగ ఆకుపై వేసాను. కొన్ని మోదుగ ఆకులను తీసుకొని వ ృత్తాకారంలో విస్తరాకులుగా తయారు చేస్తారు. ఈ విస్తారాకులు పూర్వం నుండి మన భారతదేశంలో వాడేవారు. దీనికి బదులుగా ఇప్పుడు ప్లాస్టిక్ ప్లేట్స్ వాడుతున్నారు.అన్నిటికి ప్లాస్టిక్ వాడుతున్నారు. ఇలా ప్లాస్టిక్ వాడటం వల్ల అనారోగ్య పాలవుతున్నారు. కావున ప్రతి ఒక్కరు యోగ్యమైనవి, ఆరోగ్యం మైనవి, నాణ్యమైన విస్తారాకులనే వాడండి. పర్యావరణాన్ని కాపాడండి. అమ్మ వారికి నైవేద్యం కూడా విస్తారాకును ఉపయోగిస్తాం. అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు. అందరికి ఆ చల్లని చూపుల తల్లి దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.

## ఒంటిమిట్టలో శ్రీ రాముడి 600 అడుగుల విగ్రహం

**కడప జిల్లా ఒంటిమిట్ట పల్లె వెలుగు న్యూస్:** ఒంటిమిట్ట చెరువు మధ్యలో భక్తుల మది దోచేలా కొలువుదీరనున్న శ్రీ రాముడి విగ్రహం ఆధ్యాత్మిక పర్యాటక హబ్‌గా అభివ ృద్ధి చేసేందుకు టీటీడీ ప్రణాళికలు వేస్తున్నారు,ఈ విషయమై టీటీడీ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికను అందజేసిన విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణులు.



## స్వచ్ఛతా హి సేవ: కర్నూలులో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వఛతే హి సేవ" "సఫాయి సురక్ష శిబిర్" కార్యక్రమాన్ని కర్నూలు నగరంలో నేడు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. నగరంలోని మార్కెట్ యార్డ్ మరియు ఎన్టీఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ శిబిరాలను నిర్వహించారు.

**ఉచిత వైద్యం, మందులు పంపిణీ:** ఈ సందర్భంగా డి.పి.ఎం.ఓ. డాక్టర్ ఉమా మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, తగు చికిత్సలు అందించామని తెలిపారు. వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్యంపై విలువైన సూచనలు, సలహాలు కూడా ఇచ్చామని ఆమె పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డి.పి.ఓ. విజయ రాజు, డాక్టర్లు నాగసౌమ్య, శ్రీరాములు, వైద్య సిబ్బంది మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## కళా రంగానికి తోడ్పాటు అందిస్తాం.

### కళా పోటీలకు రూ"10,వేలు ఆర్థిక సహాయం. నంద్యాల టౌన్ హాల్ నందు అంగరంగ వైభవంగా కళాకారుల పోటీలు. ముఖ్య అతిధిగా పాల్గొన్న 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** పేద కళాకారులకు అండగా ఉండడంతో పాటు కళారంగం అభివ ృద్ధికి తనవంతు ప్రోత్సాహం అందిస్తాం అని టీడీపీ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తెలిపారు.గురువారం పట్టణం లోని టౌన్ హాల్ లో అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో గల కళాకారులకు ఏకాపాత్రాభినయం పై పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని 50మంది కళాకారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కళాకారులు అందరూ ఏకాపాత్రాభినయం చేస్తూ పట్టణ ప్రజలను మెప్పించారు.దీనితో ఈ పోటీలకు గాను వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తన వంతుగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.దీంతో కళాకారులు ఆయనను శాలువా కప్పి సన్మానించారు ఈ సందరరేగా తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎం డి.ఫరూక్,ఆయన కుమారులు ఎన్ ఎం డి . ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ల ఆధ్వర్యంలో కళాకారులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం అని అన్నారు.ప్రస్తుతం సమాజంలో కళలకు ఆదరణ తగ్గడంతో కళాకారులు వివిధ రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. ఇందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరు కళాకారులకు అండగా నిలబడి తమవంతు ప్రోత్సహం అందించాలని కోరారు.తరువాత పోటీల్లో గెలుపొందిన కళాకారులకు మొదటి,రెండవ,మూడవ, నాల్గోవ బహుమతులుగా రూ 5వేలు,రూ3వేలు,రూ 2వేలు,రూ 15 వందలు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కళామండలి కళాకారుల సంఘం అధ్యక్షులు సూరి బాబు,హార్మోనిస్ట్ కొండపల్లి మధుసుధన్ అయ్య,ధూపం రామాంజనేయులు, శివరామి రెడ్డి తదితర కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మోడీ పుట్టిన రోజు వేడుకలతో బిజెపి శక్తి ప్రదర్శన.
### డోన్ లో అభిరుచి మధు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.




**పల్లె వెలుగు డోన్.** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పుట్టిన రోజు పక్షోత్సవాల భాగంగా డోన్ లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ, "ప్రధాని మోడీ తన సేవా మనోభావం, దేశాభిమానం ద్వారా ప్రతీ భారతీయుడికి స్ఫూర్తి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అభిరుచి మధు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి. రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు కిరణ్ తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ఊరేగింపును చేపట్టారు. స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందరరేగా ఘన నివాళి అర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర కార్యదర్శి గీతా మాధురి మరియు స్థానిక మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.అనంతరం అసెంబ్లీ కార్యాలయం ప్రారంభించారు. బిజెపి అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో భారీ పార్టీ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో నిమ్మకాయల సుధాకర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డోన్ లో బిజెపి శక్తి ప్రదర్శనకు ప్రజల ఘన స్పందన లభించగా, కొత్త చేరికలతో పార్టీ మరింత బలోపేతం అయిందని నాయకులు పేర్కొన్నారు.



## వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

### తేదేపా నేత చంద్రమౌళీశ్వర్ రెడ్డి పరామర్శ.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందినచాకలి చిన్న మద్దిలేటి కుటుంబ సమస్యలతో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గురువారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను మసీదుపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పరామర్శించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.



### కేసముద్రం మహబూబాబాద్ లేబర్ కార్యాలయ పరిధిలోకి రావాలి.

**కేసముద్రం, సెప్టెంబర్ 25** కేసముద్రం మండల కార్మికుల కష్టాలు తీరాలంటే మళ్లీ మహబూబాబాద్ లేబర్ కార్యాలయ పరిధిలోకి చేర్చాలని ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అన్నారు. కేసముద్రం మండలాన్ని మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి మార్చాలని కోరుతూ తహశీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ గురువారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సౌజన్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం మండలంలో భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే దాదాపు 5 వేల మంది ఉన్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు, లేబర్ కార్డుల జారీ, పరిహార క్లయిమ్ దరఖాస్తుల కోసం తప్పనిసరిగా లేబర్ కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు.

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి నీ దర్శించుకున్న శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు
### ఘన స్వాగతం పలికిన బిజెపి సీనియర్ నాయకులు మరియు ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి



**కడప జిల్లా ఒంటిమిట్ట పల్లె వెలుగు న్యూస్:** ఒంటిమిట్ట మండలంలో ఉన్నటువంటి కోదండ రామాలయాన్ని నేడు ఉదయం 11 గంటలకు శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు దర్శించుకోవడం జరిగింది టీటీడీ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి పవన్ కళ్యాణ్ గారికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి నారా లోకేష్ గారికి సత్య కుమార్ గారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సాధారణ భక్తులు అధిక ప్రాధాన్యత స్వామివారి సేవలో ఉంటామని వార్తలు తెలిపారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు గురూజీ వర్మ, రామయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..



## పశుసంవర్ధక శాఖ సిబ్బందితో సమీక్షా సమావేశం.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో గురువారం పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రుద్రవరం, శిరివెళ్ళ మండలాలకు చెందిన పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి గోవింద నాయక్, ఆళ్లగడ్డ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య సాంకేతిక సహాయ సంచాలకులు డాక్టర్ సునీల్ కిన్నెత్ పాల్ మాట్లాడుతూ పశువులలో 1000 దూడలలో లింగ నిర్ధారణ ఎదుగుదలను తప్పనిసరిగా చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పశువులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్,డాక్టర్ సుభాన్ భాష ఆయా మండలాల పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రవరంలో ధనలక్ష్మిగా అమ్మవారి దర్శనం.




**రుద్రవరం.పల్లె వెలుగు :** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకరణ కోసం అంభూరు నుంచి వచ్చిన పూజారి వేల్, సెల్వం లు అమ్మవారిని వివిధ కరెన్సీ నోట్లతో సుందరంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంత్రం ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారిని ప్రత్యేకంగా పూజించారు. ఈ పూజా కార్యక్రమాలు అర్చకులు రామడుగు కౌశి విశ్వనాథ శర్మ, శేష ఫణి శర్మ, మరియు వారణాసి గోపి శర్మల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి పూజాదాతలుగా అయ్యపు శెట్టి వీరయ్య, అయ్యపు శెట్టి సుబ్రమణ్యం, నల్లగట్ల వెంకట సత్యనారాయణ, జూటూరు మోహన్ కృష? మరియు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ వేడుకలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు మరియు రుద్రవరం పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులు పొందారు.

## రాజకీయ పరిస్థితులపై వైయస్ జగన్‌తో చర్చించిన గోవిందరెడ్డి యువనేత ఆదిత్య



**బద్వేల్ సెప్టెంబర్ 25 (పల్లె వెలుగు )** తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఆయన కుమారుడు బద్వేలు నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకొని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. పార్టీ బలోపేతం కోసం ఆదిత్య రెడ్డి మరింత కృషి చేయాలని సూచించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ, కార్యకర్తల కోసం కష్టాలను ఎదుర్కొంటూ పోరాడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డిని జగన్ అభినందించారు. 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు.

## ఇంటర్నేషనల్ యోగ ఫెడరేషన్ డైరెక్టర్ గా అవినాష్ శెట్టి

**కర్నూలు** ఇంటర్నేషనల్ యోగ ఫెడరేషన్ డైరెక్టర్ గా కర్నూలు జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టిని భారతదేశ నుంచి నియమిస్తూ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఏషియా అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష?,అంతర్జాతీయ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ధర్మాచారి మైత్రానంద గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2025 నుంచి 2028 అవినాష్ శెట్టి ఈ పదవీలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అవినాష్ శెట్టి నియామకం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి,కర్నూలు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్ర రెడ్డి, కర్నూలు జిల్లా యోగ సంఘం కార్యదర్శి మునిస్వామి,సభ్యులు సాయి కృష?,శశిధర్,డాక్టర్ ముంతాజ్ బేగం, శ్రీనివాసులు,జిల్లా ఒలంపిక్ సంఘం నాయకులు,రాష్ట్ర యోగ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వాహనాల తనికి చేపట్టిన గడివేముల ఎస్పై సి సి నాగార్జున రెడ్డి..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలంలో వాహనాల తరపు నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ గురించి గురువారం సాయంత్రం జిందాల్ ఫ్యాక్టరీ సమీపంలో గల క్రాస్ రోడ్ వద్ద తనిఖీ చేపట్టిన నాగార్జున రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్క వాహనానికి సంబంధించిన రికార్డులు డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తికి లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలి వాహనం నడిపే వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి సంబంధిత కరపత్రాలు వాహనాల లో కచ్చితంగా ఉండాలి ఈ కార్యక్రమంలో కరపత్రాలు అధికలోడుతో వస్తున్న ఆటోలకు పలువురికి ఆన్లైన్ జరిమానాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్..




**మహానంది, పల్లె వెలుగు** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరంగా ఉంటామని స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్ పేర్కొన్నారు.గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో స్వచతాహి సేవలో భాగంగా 'ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్' కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో పిచ్చి మొక్కలను తొలగించారు. స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టల్లోనే వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి. నాగేంద్ర నాయక్, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యల పై కడపకు కార్మికులు తరలి రావాలి ఏఐటీయూసీ పిలుపు



**పోరుమామిళ్ల సెప్టెంబర్ 25( పల్లె వెలుగు)** భోజన కార్మికుల సమస్యలపై పాలక ప్రభుత్వాలకు పట్టవా ?? ఏఐటియుసి సూటి ప్రశ్న స్మార్ట్ కిచెన్ ల పేరుతో భోజన కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేయడం తగదు ఏఐటియుసి 23సంవత్సరాల నుండి చాలీచాలని మెస్ చార్జీలతో పోరాటాల ద్వారా మిస్ రేట్లు పెంచుకుంటూ భోజన కార్మికుల కుటుంబాలు నోట్లోకి నాలుగు మెతుకులు వెళ్తాయన్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్లో పేరుతో భోజన కార్మికులను ఇబ్బంది పెట్టవద్దని ఏఐటియుసి మధ్యాహ్న భోజనం జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్ బాషా విలేకరుల సమావేశంలో పాలక ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాషా, మోహన్, రేణుకమ్మ, రాజి, లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు గారు మహిళలకు మధ్యాహ్న భోజనం పిల్లలకు వండి పెట్టడం ఒక వరం లాంటిది అని స్వయం సహాయక సంఘాల ద్వారా మీరు. మహిళలను వంట ఏజెంట్లుగా నియమించి ఈరోజు సెంట్రల్ కిచెన్, స్మార్ట్ కిచెన్ ల పేరుతో కాంట్రాక్టర్లు స్వలాభం కోసం ఈ విధంగా 23 సంవత్సరాల నుండి పనిచేసిన కార్మికులకు కడుపు కొట్టి, కాంట్రాక్టర్ల స్వభావం కోసం మీరుఈ పని చేయడం తగదు అన్నారు అలాగే కార్మికులకు కనీస వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్ , ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని, చట్ట భద్రత ఇవ్వాలని, ఒకపక్క అడుగుతూ ఉంటే మరొక పక్క సెంట్రల్ కిచెన్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేసే విధంగా ఆలోచిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు అన్నారు

భోజన కార్మికులు ఉచితంగా మూడు సంవత్సరాలు పని చేసి అనంతరం గౌరవ వేతనం 500 రూపాయలు నుండి 3000 రూపాయల వరకు పోరాటల ద్వారా సాధించుకుంటే, ఇప్పుడు కాంట్రాక్టర్లు కు భోజన కార్మికులపై కన్నుబడి అధిక సంఖ్యలో పేద విద్యార్థి పిల్లల కడుపు కొట్టి డబ్బులు సంపాదించుకోవాలన్నా దురాశతో సెంట్రల్ కిచెన్ పెడితే వాటికి మీరు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని ఏఐటీయూసీగా తమరి విన్నవించుకోవడం జరుగుతుంది వెంటనే కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి స్మార్ట్ కిచెన్ ల ఆలోచనలు విరమించుకొని కార్మికులకు న్యాయం చేయాలని, లేకపోతే సెంట్రల్ కిచెన్, స్మార్ట్ కిచెన్లో లలో, ప్రతి కార్మి%శ్రీ% లను, ఆయాలుగా, చదువు ఆధారంగా వారిని, పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము అలాగే 27 వ తేదీ శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో కడపలో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సమావేశం కి పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల సమితిగా విజ్ఞప్తి చేస్తున్నాం

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళం



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 25 :( పల్లె వెలుగు)** పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో వున్న 6 వ నెంబర్ చౌక ధరల దుకాణంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళ పరిస్థితులు చోటుచేసుకున్నాయి. చౌకధరల దుకాణంలో కొత్తగా వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నారని తెలియగానే ప్రజలు ఒక్క సారిగా గుంపుగా తరలివచ్చి రేషన్ షాపుకు ఎగబడ్డంతో డీలర్ దిక్కు తోచక తలా ఒక కట్ట ప్రజల చేతికి ఇవ్వడం జరిగింది. లబ్ది దారులు ఒకరి నొకరు తోసుకుంటూ వెతుక్కుంటూ గందరగోళం సృష్టించారు. అలా ఇస్తే కార్డు మిస్ అయిపోతే ఎవరు భాద్యులు అంటూ విలేఖరులు రెవిన్యూ వారి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఆర్ఐ సుధాకర్ రెడ్డి తన సిబ్బందితో చౌక దుకాణం వద్దకు చేరుకొని కాస్త ఆలస్యమైనా కార్డు దారులను క్యూ లో రప్పించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంపిణీ చేయాలని మందలించారు. ఏదయినా పొరపాటు జరిగితే అందరము కూడా భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటికయినా పంపిణీ భాద్యత డీలర్ల చేతికి ఇవ్వకుండా సచివాలయం ఉద్యోగుల ద్వారా కానీ, రెవెన్యూ సిబ్బంది ద్వారా గానీ చేసి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**కాశినాయన సెప్టెంబర్ 25 (పల్లె వెలుగు )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వంనూత నంగా ప్రవేశపెట్టినస్మార్ట్ రేషన్ కార్డు లు డీలర్లతో కలిసి సచివాలయం ఉద్యోగులు పంపిణీ చేశారు.కాశినా యనమండలం అమగంపల్లి చౌక దుకాణం పరిధిలోని లబ్దిదారులకు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షు డు,నరసాపురం ప్రాథమిక వ్యవసాయపరపతిసహకారసంఘంచైర్మన్ మురికూటి గురివిరెడ్డి(బంగారుగురి విరెడ్డి),కోడూరు మారారెడ్డి,ముడుమాల పుల్లయ్య,గురయ్య, కమలనాభుడు,లలిత సుబ్బారెడ్డి,లూకయ్యల చేతుల మీదు గాపంపిణీచేశారు. ఈసందర్భంగాగురివిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుపేద ప్రజలకునిత్యా వసర వస్తువులు చౌక దుకాణాలు ద్వారా సమస్యలులేకుండా సులభంగా పొందేందుకు వీలుగా స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్ప న చేశారన్నారు.రేషన్ షాపులదగ్గరగంట ల తరబడి ఉండకుండా నిమిషాల్లోనే నిత్యావసర వస్తువులు పంపిణీ జరిగేలా అందు బాటులోకితెచ్చారన్నారు.అందరూవీటిజాగ్రత్తగాఉంచుకొని నిత్యావసరవస్తు వులను పొందాలన్నారు.ఈకార్యక్రమంలో వీఆర్వోశ్రీనివాసులు, పంచాయతీకార్యదర్శిశివారెడ్డి, బాలస్వామి, సుబ్బారాయుడు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఉలిందకొండ గ్రామం

**కల్లూరు ..**గురువారం ఉలిందకొండ గ్రామంలో స్వచ్ఛత హి సేవ" 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో నాసర రెడ్డి, కల్లూరు మండలం ఎంపీడీవో జీఎన్ఎస్ రెడ్డి , , ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ ఇవిరమణ" , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ , నీటి సంఘం అధ్యక్షులు రంగస్వామి రెడ్డి , మహిళా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ పాల్గొన్నారు.. ఇవి రమణ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలకు గ్రామంలోని చెత్త సేకరణ గ్రామాన్ని పరిశుభ్రత ఎలా ఉంచుకోవాలో క్లుప్తంగా వివరించారు.మన గ్రామాన్ని "స్వఛభారత్ స్వఛ ఉలిందకొండ గ్రామంగా" పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన చేయడం జరిగినది, గ్రామంలోని చెత్త సేకరించే గ్రీన్ అంబాసిడర్లను సన్మానించి, మానవహారం వేసి "స్వఛభారత్ ప్రతిజ్ఞ" చేయడం జరిగినది.

## గడివేముల లో ట్రాఫిక్ సమస్యలు తిరేది ఎప్పుడో మహా ప్రభో...




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక..**నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ప్రతినిత్యం భారీ వాహనాలతో రాకపోకలకు చాలా అంతరం ఏర్పడుతుంది గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన రహదారి సమస్యలు మాత్రం ఎప్పటికీ ప్రజలకు తీరని పెద్ద సమస్యగా ఏర్పడినది సమస్య గురించి అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత ఉంది ఎందుకంటే నంద్యాల నుంచి గడివేముల నందికొట్కూరు కర్నూలు ప్రతినిత్యం రాకపోకలకు చాలామంది ఉద్యోగస్తులు విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు ఈ సమస్యలతో సాయంత్రం అయ్యేసరికి గడివేముల పాత బస్టాండు కూడలిలో ట్రాఫిక్ సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిన పరిస్థితి నెలకొన్నది ఇప్పటికైనా స్పందించి గడివేముల ట్రాఫిక్ సమస్యల గురించి ఉన్నతాధికారులు స్పందించి త్వరగా రహదారి బైపాస్ నిర్మాణం చేపట్టితే బాగుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో ఈ సమస్య వలన విద్యార్థులు ఆక్సిడెంట్ వలన మరణించిన సంఘటన ఎన్నో ఉన్నాయి ఈ సమస్యను సంబంధిత అధికారులు స్పందించి త్వరగా బైపాస్ నిర్మాణం చేపడితే ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ప్రజల యొక్క ఆవేదన..

## "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ " లక్ష్యం తో స్వచ్ఛత కార్యక్రమం .




**రుద్రవరం.పల్లె వెలుగు :** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ లక్ష్యంతో స్వఛతే కార్యక్రమం నిర్వహించామని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ బాలస్వామి ప్రజా సంఘాల నాయకుల సచివాలయ సిబ్బందిపొదుపు సంఘాల మహిళలు ఉపాధి హామీ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సెప్టెంబర్ 25 వ తేదీ న స్వఛతాహి సేవ ప్రచారంలో భాగంగా ఒక దినం, ఒక గంట ఒకసారి అనే ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలు స్వఛరేదంగా పాల్గొనే స్వఛతే దానం దీని లక్ష్యం దేశంలో స్వఛతేపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో పారిశు ధ్యప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాల్సిన ప్రత్యేక కార్యక్రమం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం నాయకులు అల్లడి శేఖర్, సీనియర్ అసిస్టెంట్ షఫ్రక్ బాబు, గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో రామకృష?, ఉపాధి హామీ ఈసీ సుబ్బన్న, జూనియర్ అసిస్టెంట్ రఫి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, సచివాలయ సిబ్బంది, పొదుపు మహిళలు, ఉపాధి హామీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఈ సి క్యాంపియన్. స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్:






**పల్లె వెలుగు సిరివెళ్ల.** సిరివెళ్ల మండల పరిధిలోని గంగారం గ్రామంలో స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ ఇది ఒక దేశవ్యాప్త ఆరోగ్య చొరవ ద్వారా ప్రారంభించబడింది. గౌరవనీయ ప్రధాన మంత్రి న రేంద్ర మోదీ ఇది భారతదేశం అంతటా మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం మరియు పోషణను మెరుగుపరచడంపై ద ృష్టి పెట్టింది. సారూప్యత లో నిర్వహించిన పోషణ్ మా - పోషకాహార అవగాహనకు అంకితం చేసిన నెల రోజుల ఉద్యమం - ఈ ప్రచారం బలమైన కుటుంబాలు మరియు ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడంలో మహిళల ఆరోగ్యం యొక్క కీలక పాత్రను హైలైట్ చేస్తుంది.

**ప్రచార కార్యకలాపాలు వీటిని లక్ష్యంగా పెట్టుకున్నాయి:** మహిళలు, కౌమార బాలికలు మరియు పిల్లల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం.అంటు మరియు అంటువ్యాధి కాని వ్యాధుల కోసం స్క్రీనింగ్ అందించండి.పోషకాహారం, పరిశుభ్రతపై ఆరోగ్య సలహాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.రోగ నిరోధక శక్తి ని, పిల్లల ఆరోగ్య సంరక్షణ ను బలోపేతం చేయాలి.దేశ వ్యాప్తంగా సమగ్రమైన ఆరోగ్య సేవలకు ప్రాప్యతను నిర్ధారించడం.ఈ ప్రచారం సమాజాలు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, విధాన రూపకర్తలను కలుపుతుంది. ఆరోగ్యకరమైన మహిళలు, సాధికారత కలిగిన కుటుంబాలు, బలమైన భారతదేశం. సిరివెళ్ల మండల్ గంగవరం గ్రామంలో ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం హాస్పిటల్ సిబ్బంది సిహెచ్ఓ చిన్న రంగమ్మ , డాక్టర్. వెంకటరెడ్డి, హెచ్ఐవి/ఎయిడ్స్ , సుఖ వ్యాధుల పట్ల మరియు డ్రగ్ డి- ఆడిక్షన్. అవగాహన : కార్యక్రమంలో మీరామ్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా,హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఆర్ టి కేంద్రాలు, లింక్ ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది చూసి హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం - 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు.

హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివ ృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు.

కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శకుంతల లింక్ వర్కర్, ఏఎన్ఎం రమాదేవి ,ఆశవర్కర్స్ అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సథ్. ప్రోగ్రాం లో పాల్గొన్న మండల అధికారులు..



నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామంలో గ్రామ టిడిపి నాయకులఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏ గంట ఏక్ సత్ కార్యక్రమం లో నిర్వహించిన ప్రోగ్రాం లో పాల్గొన్న మండల అధికారులు సిబ్బంది. ఈ కార్యక్రమము ఒకరోజులో పరిశుభ్రత పబ్లిక్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్ర ఉంచుకుంటే వాటి గురించి.మన ప్రాంతాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రజలకు శుభ్రత స్వఛాంధ్ర పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సంబంధిత అధికారులు మరియు స్వఛభారత్ కార్మికులు మండల అధికారులు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున స్పందన లభించింది.ఈ కార్యక్రమం గడివేముల మండల ఎంపీడీవో వాసుదేవ గుప్త ఆధ్వర్యంలో మరియు మండల పంచాయతీ సెక్రెటరీ మరియు సచివాల సిబ్బంది కాంటాక్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం ప్రజలలో మంచి స్పందన కలిగే విధంగా పరిశుద్ధ పరిశుభ్రత గురించి ఎంతో వాటి వలన ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వఛభారత్ కార్మికులు మరియు అన్ని శాఖల సంబంధిత అధికారులు వారి యొక్క సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## కర్నూలులో విషాదం: కె.సి. కెనాల్‌లో ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు గల్లంతు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు పట్టణంలో గురువారం మధ్యాహ్నం జరిగిన విషాద ఘటనలో ఇద్దరు బాలురు కె.సి. కెనాల్ నీటిలో మునిగి గల్లంతయ్యారు. తమ స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన వీరు, ఈత సరిగా రాకపోవడంతో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది.ఈ రోజు (25.09.2025) మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో, వినాయక్ ఘాట్ సమీపంలోని కె.సి. కెనాల్‌లో ఈ ఘటన జరిగింది.

**గల్లంతైన బాలుర వివరాలు:** వడ్డే అశోక్ (వయస్సు 13 సం?లు), తండ్రి: వడ్డే రాముడు (లేట్), ఇంటి నెం. 7-117-5-2, వాసవి నగర్, క్యాంప్, కర్నూలు టౌన్ కొమ్ము ప్రశాంత్ (వయస్సు 12 సం?లు), తండ్రి: శివన్న (లేట్), ఇంటి నెం. 51/952/109%దీ%, సీతారాం నగర్, కర్నూలు టౌన్.వీరి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు. బాలుర తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 3 టౌన్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ బాలుర గురించి ఏమైనా సమాచారం తెలిసినట్లయితే, వెంటనే కింది నంబర్లకు తెలియజేయవలసిందిగా పోలీసులు ప్రజలను కోరారు.

**సంప్రదించాల్సిన నంబర్లు:** కర్నూలు 3 టౌన్: 9121101061 ల్యాండ్ లైన్ నంబర్: 08518-277187

## చీకటి తొలగించి విద్యుత్: వెలుగులు విరజిమ్మేలా: చర్యలు:

### గ్రామ సర్పంచ్ దగడ మహేశ్వరి.



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల పరిధిలోని జీనేపల్లి గ్రామం లో వీధి దీపాలు వేయించనట్ల గ్రామ సర్పంచ్ దగడ మహేశ్వరి అన్నారు. గ్రామంలో ఆయా కాలనీల్లో వీధి స్తంభాల వెంట తనిఖీ చేసి విద్యుత్ దీపాలు వెలగని ప్రతి విద్యుత్ స్తంభానికి వీధి దీపాలు వేశారు. ఈ సందర్భే గా సర్పంచ్ దగడ మహేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో చీకటిని తొలగించి విద్యుత్ వెలుగులు విరజిమ్మే లా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామపంచాయతీ కి నిధులు లేకున్నా సొంత నిధులతో గ్రామ ప్రజల శ్రేయస్సుకోసం వీధులో విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు క ృషి చేస్తానన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక ద ృష్టి సారించామన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నా ద ృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే పష్కరించేం దుకు క ృషి చేస్తానని అన్నారు.

## మానవ మనుగడకు మొక్కలు నాటండి పీడీ లీలావతి:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**-మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో గల రెండవ అంగన్వాడి సెంటర్ ఆవరణంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి లీలావతి మొక్కలు నాటి మానవ మనుగడకు దోహదం చేస్తున్న వ ృక్షాల గురించి వివరించారు. ఏక్ దిన్ ఏ గంటే ఏక్ షాల్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరూ మొక్కల పెంపకంలో పరిసరాల పరిశుభ్రతకు భాగస్వాములు కావాలని పిడి లీలావతి పిలుపునిచ్చారు. సిడిపిఓ తేజావతీదేవి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలను సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజినీర్



**వరంగల్ సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి:** హనుమకొండలో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. కొడకండ్లలో స్కూల్ భవనం బిల్లుల మంజూరు కోసం రూ.18వేలు లంచం అడిగి.. నేడు రూ.8వేలు తీసుకుంటుండగా అసిస్టెంట్ ఇంజినీర్ రమేశ్ ఏసీకి పట్టుబడ్డారు. గతంలో రూ.10వేలు తీసుకున్నట్లు సమాచారం. జనగామ డీఈవో ఆఫీస్లో రమేశ్ పని చేస్తున్నాడు.

## ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలను అందించాలి

### - అత్యధికంగా రైతులకు పంట రుణాలనివ్వాలి..
### - బ్యాంకర్ల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్..




**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి**: ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలను అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో కో ఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం రూ.1221.72 కోట్లు కాగా, అందులో రూ.136.74 కోట్ల రుణ లక్ష్యం సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, హౌసింగ్ లోన్లు మరియు ఎడ్యుకేషన్ లోన్లను క్షుణ?ంగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులతో తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్ధిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఉన్న రైతు వేదికలల్లో ప్రతినెలా సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు క ృషి చేయాలన్నారు. మహిళా శక్తి ఇనిషాటివ్ ప్రోగ్రాం కింద మహిళలకు మోడల్ సెంటర్స్ ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలన్నారు. అదేవిదంగా, రుణాలు పొందే వారికి కూడా రుణాల వినియోగంలో లబ్ధిదారులకు అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.

**చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..** భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం వరికోల్ పల్లి(కుమ్మరిపల్లి) గ్రామానికి చెందిన శ్రీరాముల విషు? వర్ధన్, పాల రజిత ఇటీవల జరిగిన కాళేశ్వరం పుష్కరాలకు వెళ్తూ కమలాపురం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కాగా, వారి కుటుంబ సభ్యులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను కలెక్టరేట్ లో అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రభుత్వం తరపున కూడా ఎలాంటి సహకారం అవసరం ఉన్న అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు.





## వైయస్సార్ పార్టీలో చేరిన బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి

### కె.ఆర్ మురహరి రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25** వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై,యస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ బీజేపీ, టీడీపీ నాయకులుకె.ఆర్.మురహరి రెడ్డి (ఎమ్మిగనూరు బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జ్), కిరణ్ కుమార్ (బీజేపీ ఎమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్), మాల మధుబాబు (టీడీపీ మాజీ కౌన్సిలర్ - ఎమ్మిగనూరు), చేనేత మల్లికార్జున (టీడీపీ ఎమ్మిగనూరు సిటీ జనరల్ సెక్రటరీ) ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక,రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, పలువురు కర్నూలు జిల్లా నాయకులు. నందవరం మండలం నాయకులు విరుపాక్షి రెడ్డి , శివారెడ్డి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## జిందాల్ యాజమాన్యం సహకారంతో ఉదయానంద హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేలు మండలంలో జిందాల్ యాజమాన్యం వారి సహకారంతో చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిన ఈ కార్యక్రమానికి నంద్యాలలో ప్రముఖ వైద్య ఉదయం నంద వారి హాస్పిటల్ సహకారంతో ఉచిత గా సి ఎస్ ఆర్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని ఇతర గ్రామాల నుంచి ప్రజలు అత్యధికంగా తరలి రావడంతో జరిగింది ఈ కార్యక్రమంలో దాదాపు సుమారు 632 మంది కంటి మరియు ఆర్తో ఫిట్ అన్ని రకాల జబ్బుల గురించి వైద్య పరీక్షల గురించి పరీక్షించి వారికి తగిన మెడిసిన్ పరీక్షలు వాటి గురించి వైద్య సిబ్బంది సలహా సూచన మేరకు ఉచితంగా మందులు పంపిణీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు జిందాల్ యాజమాన్యం సిబ్బంది అధికారులు గ్రామ నాయకులు ప్రజల స్వఛభారత్ కార్మికులు సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## 1404 మెట్రిక్ టన్నుల యూరియ పంపిణీ:

### ఏఓ సుధాకర్:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**-మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల రైతన్నలకు 1404-23 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి ఏ వో.సుధాకర్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా సొసైటీలు ఆర్ఎస్కేలు ఐక్య సంఘం ద్వారా పంపిణీ జరిగిందన్నారు వీటితోపాటు మన గ్రోమోర్ మరియు ఇతర ప్రైవేట్ డీలర్లకు వారి వారి కంపెనీలు యూరియా అందజేశాయని తెలిపారు. నంద్యాల జిల్లాలో బనగానపల్లె బండి ఆత్మకూరు నంద్యాల తరువాత శిరివెళ్ళ కే అత్యధికంగా మార్క్ ఫెడ్ ద్వారా యూరియా వచ్చిందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. వచ్చిన యూరియాను నిబంధనల మేరకు పంపిణీ చేశామని ఈ సందర్భేగా స్పష్టం చేశారు

# ఐకెపి, ఐసిడిఎస్ అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు.





**కేసముద్రం, సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గురువారం మండలంలోని ఐకెపి, ఐసిడిఎస్ అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసముద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ దుర్గ ముఖ్య అతిథిగా పాల్గొని పోషన్ అభియాన్, బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కల్వల గ్రామంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమజ్యోతి అధ్వర్యంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాళ్లతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రంగాపురం గ్రామంలో ఐకెపి విఓఏ మంజుల, కల్వల గ్రామంలో ఐకెపి విఓఏలు మాందాటి కళావతి, జల్లే రజిత, మూల లావణ్యల ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులచే బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో అంగన్వాడీ టీచర్లు పులి భారతమ్మ, పొడకంటి సరోజన, ఏదెల్లి రజిత, ఆరేపు ధనమ్మ, జయమ్మ, ధనలక్ష్మి, రజని, నిర్మల, లలిత, నాగేంద్ర, వసంత, వెంకటమ్మ, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

**- భానోత్ వీధి, కుందూరుపల్లిలో జరిగిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి:** లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి బానోత్ వీధి19వ వార్డు మరియు కుందూరుపల్లి 9వ వార్డు లల్లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందరరేగా ఎమ్మెల్యేకు యువతులు, కాలనీ వాసులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం కుందూరుపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తీజ్ పండుగలో యువతులు ఆట పాటలతో ఆనందంగా పాల్గొనడం మన ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం లంబాడీ కులస్తుల అభివ ృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, లంబాడీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు క ృషి చేస్తుందని తెలిపారు.

## నవదుర్గ వైభవంలో మహాలక్ష్మి అవతారంగా పూజలు



**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి**: గణపురం మండలంలోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర ఆలయం లో దేవి శరన్నవరాత్రుల భాగంగా నాల్గవ రోజున గురువారం నవ దుర్గారూపాలలో ఒకటైన మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరణ చేసి అర్చకులు లంక కిషన్ శర్మ పూజలో కూర్చున్న దంపతులతో పూజ నిర్వహించడతో పాటు మహిళలచే సామూహిక కుంకుమ పూజ అభిషేకలు చేసారని నిర్వాహకులు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. వచ్చిన భక్తులకు సంకల్పం చెప్పిఆశీర్వాదం ఇచ్చి అనంతరం తీర్థప్రసాదాలుతో ముగించారాని వారు తెలిపారు.

## కేశపూర్ గ్రామంలో కోతుల బీభత్సం



**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, (పల్లె వెలుగు) న్యూస్**వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో కంసాలి రాజు వయసు( 38 ) తన ఇంటి ముందు పనిచేస్తుండగా కోతులు దాడి చేసి ఎడమ చేవును కొరికి పట్టుకొని వెళ్లిన సంఘటన కేశవపూర్ లో చోటుచేసుకుంది. కోతుల దాడిలో గాయపడిన రాజు పరిస్థితి విషమంగా ఉండడంతో బాధితున్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిన స్థానికులు. ఇకనైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు

## క్షయ వ్యాధి గ్రస్తుల కు పోషకాహార కిట్ల పంపిణీ



**వెల్దండ, సెప్టెంబర్ 25, పల్లె వెలుగు దినపత్రిక**: వెల్దండ మండల పరిధిలో ప్రస్తుతం క్షయ వ్యాధికి మందులు వాడుతున్న బాధితులకు న్యూట్రిషన్ కిట్ల ను గురువారం ఎస్.బి. ఐ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ సింధు మెడికల్ ఆఫీసర్, క్లస్టర్ సి హెచ్ ఓ శ్రీనివాస్ , స్టేట్ కో ఆర్డినేటర్ హనుమంతు, సాజిద్ అలీ, గౌరీ కుమార్, మధుసూదన్ రెడ్డి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా డాక్టర్ సింధు మాట్లాడుతూ టిబి వ్యాధిని సకాలంలో గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయమయ్యే జబ్బు అని, ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే మందులతో పాటు ఎస్.బి.ఐ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేసిన పోషకాహార కిట్స్ టీబి పేషెంట్స్ కు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ ఎస్బిఐ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.

## పేద వాని సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి:** పేద వాని సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు,శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.గురువారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గ ృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరం అర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందరరేగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు.మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు.నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు.ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు.గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు.మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.400 నుండి 599 ఎస్ ఎఫ్ ట్ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఎలీలీణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఒక ఇళ్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోటామని తెలిపారు.పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు.నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గ ృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గ ృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచించారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు.ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..**నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. %ూా ×% ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు.లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్,గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ ృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, మహాదేవపూర్ సింగిల్ విండో ఛైర్మన్ తిరుపతి రెడ్డి, సీడీపీఓ రాధిక పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి**



**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి**: గురువారం జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ" జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబెల్లి రఘునాథ్ హాజరయ్యారు.ముందుగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ..పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సాధారణ ప్రజల కోసం, సమాజంలో చివరి అంచున ఉన్నవారి కోసం ఆలోచించిన మహానుభావుడు,ఆయన అంత్యోదయ తత్వం 'చివరి వ్యక్తి అభ్యున్నతి' అనే ఆలోచన నేటికీ దేశానికి మార్గదర్శనం చేస్తోంది. ప్రతి కార్యకర్త ఆయన బాటలో నడవాలి.ఆయన ఆలోచనలే మన బీజేపీకి బలమైన పునాది" అని పేర్కొన్నారు.తరువాత జరిగిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 11 ఏళ్లుగా నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని,ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత గౌరవాన్ని సంపాదించిందని, పేదలకు సంక్షేమ పథకాల రూపంలో మోదీ చేస్తున్న సహాయం కోట్లాది కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తోందని,ఉజ్వల యోజన,జనధన్ ఖాతాలు, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ విద్యుత్, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతో దేశం అభివ ృద్ధి దిశగా దూసుకుపోతోంది. మోదీ 11 ఏళ్ల పాలనలో పారదర్శకత, అవినీతి రహితత,సమగ్రాభివ ృద్ధి,సామాజిక న్యాయం ప్రధానంగా నిలిచాయి అని వివరించారు.సింగరేణి కార్మికులు రాత్రి పగలు కష్టపడి దేశానికి "బొగ్గు సరఫరా చేస్తున్నారు.వారి శ్రమ వల్ల పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తోంది భద్రత, వైద్యం,గ ృహ వసతి,బోనస్ మరియు పింఛన్ సౌకర్యాలను అందిస్తోంది.భవిష్యత్తులో కూడా వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం క ృషి చేస్తుంది అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ ఆలోచనలను ప్రతి కార్యకర్త జీవన సూత్రంగా తీసుకోవాలి. బీజేపీ యొక్క ప్రతి అడుగు పేదల కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే మనం కూడా ప్రజలతో మమేకమై కష్టనష్టాలను అర్థం చేసుకుంటూ క ృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి లు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, తాటికొండ రవి కిరణ్,జిల్లా కార్యదర్శి భూక్య భాగ్య,జిల్లా మీడియా కన్వీనర్ మునేందర్,కార్యాలయ కార్యదర్శి తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, రూరల్ అధ్యక్షులు పులిగుజ్జు రాజు నాయకులు సునీత,కొమరన్న, శివక ృష? తదితరులున్నారు.

## మహా చండీయాగం నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి:** లోక కళ్యాణార్థం, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కాంక్షిస్తూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మహా చండీయాగం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం తన స్వగ్రామమైన ధన్వాడలో గల దత్తాత్రేయ స్వామి వారి మందిరంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందరరేగా ఏర్పాటు చేసిన భవాని మాతా అమ్మవారి మంటపం వద్ద గణపతి హెూమం, నవగ్రహ హెూమం, మహా చండీయాగం నిర్వహించారు. లోకమాత దుర్గాదేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందరరేగా అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు అధిక దిగుబడులు రావాలని కోరినట్లు ఆయన తెలిపారు. దుర్గ భవాని దీక్ష మాల ధారణ చేసిన భక్తులతో, గ్రామ ప్రజలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబుకు ఆశీర్వచనాలు అందజేశారు.

## మహర్షి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు శ్రమదాన కార్యక్రమం



**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, ( పల్లె వెలుగు)** ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ ప్రేమ్ నగర్, ములుగు పరిసర ప్రాంతాలలో శ్రమదానం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సమస్యలు మరియు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.శ్రమదాన కార్యక్రమ తదనంతరం ప్రిన్సిపాల్ ఎన్. సంజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సేవాభావాన్ని కలిగి ఉండి వారి వ్యక్తిగత నైపుణ్యాలను అభివ ృద్ధి చేసుకోవడానికి ఇలాంటి ఎన్ ఎస్ ఎస్ క్యాంపులు మంచి మార్గమని సూచించారు.కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల కోసం యువత శక్తిని ఉపయోగించాలని వారి వ్యక్తిగత నైపుణ్యాలను అభివ ృద్ధి చేసుకోవాలని తద్వారా జీవితంలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్. వెంకట్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ ,కుమార్. అధ్యాపకులు కె, నరేష్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



పల్లె వెలుగు
శుక్రవారం 26-09 -2025

## డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 25, పల్లె వెలుగు** జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల మండల అధ్యక్షుడు-మోతిలాల్



**వెల్దండ, సెప్టెంబర్ 25, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన పూజ మరియు అన్నదాన కార్యక్రమానికి వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాణావత్ .శంకర్ నాయక్, లాల్ నాయక్, నరసింహ పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 25, పల్లె వెలుగు** జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందంచే తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భజలాల అభివృద్ధికై ఎంతో లాభం జరిగిందని శాస్త్రజ్ఞులు ఖరారు చేస్తూ భావితరాలకు, వ్యవసాయ ఆధారిత పనులకు ఎంతో లబ్ది చేకూరుతుందని తెలుపుతూ 2 కోట్ల రూపాయల అవార్డు మంచిర్యాల జిల్లాకు కేంద్రం ప్రకటించిందని తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు,చీఫ్ బ్యూరో సెప్టెంబర్, 25 పల్లె వెలుగు** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ పనులకు సంబందించిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ పై అధికారులతో జూమ్ కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు, తూర్పుగోదావరి, మన్యం జిల్లాలలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి మండలాలలో గుర్తించిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు జారీ చేయాలన్నారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వఛరేదంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం, అల్లూరి సీతారామరాజు జిల్లా భూసేకరణ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

### రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్25** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. గౌడ కులస్తుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ తల్లి దీవెనలతో భూపాలపల్లి నియోజకవర్గంలోని గ్రామాలన్నీ పాడిపంటలతో పచ్చగా ఉండాలని, ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ కృషి చేస్తుందన్నారు. కాగా రంగాపురం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని గౌడ కులస్తులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు, నాయకులు కత్తి సంతోష్, రాజు, రమేష్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## నేటి అలంకారం శ్రీ కాత్యాయని దేవి




**వెల్దండ సెప్టెంబర్ 25 పల్లె వెలుగు దినపత్రిక:** మండల పరిధిలోని బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. జూలూరి సత్యనారాయణ, పుష్పవతి, బాదం జగదీశ్వర్, శశికళ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు.జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రామకృష? శాలువాలు కప్పి వారిని సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిక్కుమాండ్ల .శ్రీనివాస్, అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, రాజయ్య, తిరుపతయ్య, వజ్ర లింగం, ఆలంపల్లి కృష?, కుమారస్వామి, సంతోష్ , ఆర్యవైశ్య సంఘం మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రాచూరు లో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**వెల్దండ సెప్టెంబర్ 25 పల్లె వెలుగు దినపత్రిక:** నల్గొండ మండల పరిధిలోని రాచూరు గ్రామంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి నూతన గ్రంథాలయ శ్రీకారం చుట్టారు. గ్రంథాలయ నిర్మాణానికి సుమారు 14 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టనున్నారు. గ్రంథాలయ శంకుస్థాపన సందరరేగా ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీ మల్లు రవి కి కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు పుల్లయ్య, ఎల్.హెచ్ .పి .ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్,హరి కిషన్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్త సేకరణ పై సిఆర్పీలకు శిక్షణ

**బనగానపల్లె సెప్టెంబర్ 25** కోవెలకుంట్ల మండలం లోని కోవెలకుంట్ల గ్రామ పంచాయతీ లో ఉన్న ఎస్ డబ్ల్యూ పి సి ఎల్టిసి సెంటర్ నందు కోవెలకుంట్ల, బనగానపల్లె,కొలిమిగుండ్ల,సంజామల, అవుకు మండల పరిధిలో గల కమ్యూనిటీ రిసోర్స్ పర్సనెన్స్ (సిఆర్పీ)లకు ప్రజలు తడి చెత్త ఎలా వేరు చేయాలి. అని ప్రతి సిఆర్పీ 1000 ఇళ్ళకి ఎలా అవగాహనా కల్పించాలి అనే వాటిపై 5 మండలాల సిఆర్పీ లకి శిక్షణ ఇచ్చారు కార్యక్రమం లో కోవెలకుంట్ల మండల స్పెషల్ ఆఫీసర్ కళ్యాణి, కోవెలకుంట్ల పరిషత్ అభివృద్ధి అధికారి కె. వరప్రసాద్ రావు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. ప్రకాష్ నాయుడు, సంజామల ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. రాధికా మరియు జిల్లా రిసోర్స్ పర్సన్ యస్వంత్ కుమార్ శిక్షణ కార్యక్రమంకు హాజరయ్యారు.

## మానవ హక్కుల సంఘంలో పదవులు పొందిన కొలిశెట్టి పవన్,యల్లనూరు నాగార్జున

**బద్వేల్, సెప్టెంబర్ 25 (** కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి కొలిశెట్టి పవన్ కుమార్, యల్లనూరు నాగార్జున వారికి హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ షేక్ హాజీ వారు ఈరోజు బద్వేల్ కు సంబంధించిన కొలిశెట్టి పవన్ కుమార్, యల్లనూరు నాగార్జున పదవులను ఇవ్వడం జరిగింది అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా కొలిశెట్టి పవన్ కుమార్, కడప డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా యల్లనూరు నాగార్జున ప్రకటించడం జరిగింది సందరరేగా వారు మాట్లాడుతూ నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా షేక్ హాజీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 25, పల్లె వెలుగు** ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల (ఇ/మీ) పరిధిలో జరుగుతున్న నిర్మాణం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళీకృష? తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికి సరిపడా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగవ రోజు ఘనంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**భూపాలపల్లి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు ప్రతినిధి** : గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు గురువారం దుర్గామాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దుర్గామాత కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 25, పల్లె వెలుగు** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఏలూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పక్కా చర్యలు చేపట్టాలి.

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

ఏలూరుచీఫ్ బ్యూరో,సెప్టెంబరు 25:పల్లె వెలుగు ఏలూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక అమలు చెయ్యాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన కాలుష్య నియంత్రణా మండలి, నగరపాలక సంస్థ, రవాణా, పోలీసు, అటవీ, పరిశ్రమలు, తదితర అధికారులతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్ సిపి) జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం జరిగింది. ఏలూరు నగరపాలక సంస్థకు స్లీపింగు మిషన్, వేస్ట్ సపరేషన్ మిషన్ యన్ క్యాప్ నిధులతో కొనుగోలు చేసి, పూర్తిస్థాయిలో వాడుకలోకి తెచ్చామని నగరపాలక సంస్థ కమీషనరు జిల్లా కలెక్టరుకు వివరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు** కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు నగర వాసులకు స్వఛమైన గాలి, మంచి వాతావరణాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వాయుకాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టేందుకు ముందస్తుగా కేంద్ర పర్యావరణ శాఖ విడుదల చేసిన నిధులతో మిగిలిన పనులు పూర్తి చేయాలన్నారు. నగరంలో 2024 -2025 పనులపై సుదీరంగా సమీక్షించి త్వరగా పూర్తిచేయాలని నగరపాలక సంస్థ, పోలీసు శాఖలను జిల్లా కలెక్టరు ఆదేశించారు. క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం క్రింద నగరంలో చేపట్టబోయే పనులపై సమీక్షించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు తీసుకోవలసిన చర్యలను సమావేశంలో చర్చించారు. వాయుకాలుష్య స్థాయి 20 నుండి 80 శాతం వరకు తగ్గించి గాలిలో నాణ్యతను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంతో పాటు రూరల్ ప్రాంతాల్లో గల ప్రైవేటు బంకులను తనిఖీచేసి పెట్రోల్, డిజిల్ నాణ్యతను పరీక్షించాలని, నాణ్యత లోపిస్తే సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో గ్రీన్ వాహనాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బ్యాటరీ వాహనాలను ప్రజలకు అందుబాటులో రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గాలిలో దుమ్ము,ధూళి శాతాన్ని మిషన్ ద్వారా పరీక్షలు జరిపే డిజిటల్ డిస్ ప్లే అక్టోబరు 10వ తేదీ లోపుగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. కాలం చెల్లిన వాహనాలను గుర్తించి సీజ్ చేసి, వాహన ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో ఆర్టీవో యం.అచ్యుత్ అంబరీష్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణా మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, నగర పాలక సంస్థ కమీషనరు



ఏ.భానుప్రతాప్, జిల్లా పరిశ్రమల అధికారి పి.సుబ్రహమణ్యేశ్వరరావు, జిల్లా రోడ్డు ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖర్, డియస్పి డి.శ్రావణ్ కుమార్, ఆర్ %డ% బి శాఖ ఇఇ వై.వి.కిషోర్ బాబుజీ, డియస్ వో ఇ.బి.వి.విలియమ్స్, సిపిసిబి కన్సాల్టెంటు ఏ.కోమలి, రవాణా, పోలీసు, వ్యవసాయ, కాలుష్య నియంత్ర మండలి, పౌరసరఫరాలు, అటవీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను వేగవంతం చేయండి

### ప్రగతి సూచికలను 5వ తేదిలోపు నమోదు చేయండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, పల్లె వెలుగు జిల్లా బ్యూరో, సెప్టెంబరు, 25 :- బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలు నుండి సాంకేతిక సమాచార కార్యకలాపాలపై మండల స్థాయి అధికారులకు వీడియో కానారేన్స్ ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 50,035 మంది బంగారు కుటుంబాలు నమోదు కాగా, అందులో 33,631 కుటుంబాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా మిగిలిన 16,404 కుటుంబాలను తక్షణమే మార్గదర్శకులతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రగతి సూచికల నివేదికలను ప్రతి నెల 5వ తేదీ లోపు మండల అధికారులు నమోదు చేసి, 8వ తేదీలోపు జిల్లా అధికారులు అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. గత ఏడాది అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 42,883 ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారా క్లియర్ చేయబడినట్లు వెల్లడించారు. ఇకపై అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని, ఏ అధికారి వద్దా పెండింగ్ ఉండరాదని తెలిపారు. సెలవు దరఖాస్తులు సైతం ఈ-ఆఫీస్ ద్వారానే సమర్పించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటివరకు 2850 ఫిర్యాదులు స్వీకరించగా, 430 తిరస్కరించి, 169 దరఖాస్తులను ఆమోదించామని వివరించారు. ఈ వ్యవస్థపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించేందుకు డిఎల్డిఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించేందుకు క ృషి చేయాలని సూచించారు. అలాగే ఆర్టిజిఎస్ లెన్స్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన 123 పారామీటర్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. డ్రోన్ల వినియోగంపై సంబంధిత శాఖలు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఏజెంట్ స్పేస్ కు సంబంధించి ఇప్పటివరకు 4 లక్షల డాక్యుమెంట్లు గూగుల్ యాప్ ద్వారా అప్లోడ్ చేసినట్లు పేర్కొంటూ, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమా నీ చిరునామా ఎక్కడా...?

### స్వచంద్ర అంటే ఇదేనా...?

### తుస్సుమన్నా... స్వచ్ఛహి సేవా....!

వెలుగోడు సెప్టెంబర్ 25 పల్లె వెలుగు పారిశుద్ధ్యం స్వఛతే కోసం ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెస్తూ ఆచరించాలని ఆదేశాలు ఇస్తున్నాయి. స్వరా?ంధ్ర - స్వచంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది కాలం క్రితం ప్రవేశ పెట్టింది, కార్యక్రమ అమలు చేసిన పనులను వివిధ శాఖలు అధికారులు ప్రభుత్వ వెబ్ సైట్ లలో కార్యక్రమాలు చేసినట్లు ప్రభుత్వానికి చెప్పుకుంటున్నారు. ప్రతినెల ఓ శనివారం సా సా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పారిశుధ్యానికి పాటు పడుతున్నట్లు అధికారులు ఫోటోలు పంపిస్తున్నారు తప్ప వాస్తవ పరిస్థితులు సంపూర? ద ృష్టితో అమలు చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం చెప్పిన విధంగా ఆయా రోజుల్లో కార్యక్రమాన్ని మ మ అనిపిస్తున్నారు. సా సా అమలు చేస్తున్నప్పటి నుంచి ప్రభుత్వ కార్యాలయలు, విద్యాలయాలు పూర్తి స్థాయిలో పారిశుధ్యం అమలౌతుందా అన్నది అంతుచిక్కని ప్రశ్న..? ఫోటో కార్యక్రమాలు కాకుండా



వాస్తవంగా కార్యక్రమం పై చిత్తశుద్ధి తో పని చేస్తే విద్యాలయాలు, కార్యాలయాలు స్వేఛాలేయాలుగా మారుతాయని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం విజయవంతం అవ్వటమే కాక కాలుష్య నివారణ, ప్రజారోగ్యం మెరుగు పడతాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. క్షత్ర స్థాయి లో ఉన్నతాధికారులు పర్యటించి ఫోటోలకే పరిమితమవుతున్న యంత్రాంగంపై చర్యలు చేపడితే తప్ప సా సా సమర్థవంతంగా అమలయ్యేలా కనిపించడం లేదు. " ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్" పేరుతో వెలుగోడు మండల అభివ ృద్ధి అధికారి మండలం లోని అధికారులందరికీ ఉత్తర్వులు ఇచ్చారు ఉత్తర్వుల్లోని సారాంశం ప్రకారం ప్రజలతో కలిసి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వఛహీ సేవా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఐతే గురువారం నాటి ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రమే పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫోటోలతో ముగించారు. వాస్తవానికి ఎక్కడా కూడా ఓ తట్టెడు వ్యర్థ పదార్థాలను తొలగించిన పాపాన పోలేదు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చింది కార్యక్రమం విజయవంతం అయినట్లు బలాలు కొడుతున్నారే తప్ప స్వఛహీ సేవా అనేదానికి అర్థమే లేకుండా చేశారని చెప్పవచ్చు. సేవా ద ృక్పథంతో చేసే పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తే ప్రజలు కూడా ఎక్కడ పడితే ఎక్కడా వ్యర్థ పదార్థాలు పడవేయకుండా ప్రభుత్వ ఆశయానికి తోడుపడేలా అధికారులు ప్రజా ప్రతినిధులు ముందుండి నడిపించాల్సిన అవసరం ఉంది.



# జిల్లా అధికారులతోసమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: సెప్టెంబర్ 25, పల్లె వెలుగు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డ్వామా, డీఆర్ డ్డిఏ, డిపిఓ, ఫిషరీస్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, సిపిఓ, కార్మిక శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని ఎంపీడీవోలతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో 2024 - 25 సంవత్సరంలో మంజూరైన మినీ గోకులం క్యాటిల్ షెడ్ ల నిర్మాణాలను వారం లోపుగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 2025 - 26 సంబంధించి కొత్త క్యాటిల్ షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో హార్టికల్చర్ ప్లాంటేషన్ 350 ఎకరాల్లో చేపట్టాల్సి ఉండగా 250 ఎకరాల్లో ఇప్పటివరకు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 50 ఎకరాల్లో కూడా హార్టికల్చర్ ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు అర్హత కలిగిన ప్రతి ఇంటికి కంపోస్ట్ పిట్ ను పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో 1,86,980 జాబ్ కార్డులు ఉండగా, 3,08,329 మంది శ్రామికులు ఉన్నారన్నారు. 2024 25 ఆర్థిక సంవత్సరంలో వేతనాలు కింద రూ.101.18 కోట్లు, సామాగ్రి కింద రూ.44.82 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. జాబ్ కార్డ్ లు ఈకేవైసీ సెప్టెంబర్ 30 లోపుగా పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మ్యాజిక్ డ్రైన్ ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు అందరూ పిట్లను ఏర్పాటు చేసుకోవాలని, డ్రైనేజీల్లో పైపులను పెట్టకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. బగ్గేశ్వరం, వీరవాసరం, రేలంగి తదితర హైవే రోడ్డు మార్జిన్ లో ఎక్కువగా చెత్తను డంపు చేస్తున్నారని, చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డంపింగ్ యార్డు సమస్య ప్రధానంగా ఉందని పొడి చెత్త, తడి చెత్త వేరు చేయకపోతే డంపింగ్ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.



అన్ని కలిపి డంపింగ్ చేయడం వలన దుర్వాసన, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలన్నారు. అభివ ృద్ధి చెంది, విజ్ఞానం కలిగిన జిల్లాలో ఓపెన్ యూరినేషన్ ఎక్కువగా ఉందని, ఇది సరైన నాగరిక చర్యకాదని, మన సంస్కృతిలో భాగంగా ఎక్కడపడితే అక్కడ ఓపెన్ యూరినల్స్ చేయవద్దని సూచించారు. పరిశుభ్రత అనేది కంటికి కనిపించే అంతగా శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరం ఉన్న అన్ని కార్యాలయాలు ప్రతిపాదలను సమర్పించాలని ఆదేశించారు. ఇంకా మిగిలి ఉన్న ఓ హెచ్ ఆర్ ట్యాంకుల మెట్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, త్రాగునీటి వనరులను నిరీ?త సమయంలో తనిఖీ చేసి వాస్తవ నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. స్వఛమైన త్రాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమిత్వ సర్వేలో నరసాపురం ప్రాంతంలోని కొన్ని మండలాలు వెనుకబడి ఉన్నాయని, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జేజేయంలో నీటి సరఫరా చేస్తున్న గ ృహాల నుండి వాటర్ టాక్స్ ను పెండింగ్ లేకుండా వసూలు చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక ద ృష్టి సాధించాలని, గుర్తించిన వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. పి4 లో భాగంగా బంగారు కుటుంబాలతో దాతల అనుసంధాన ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. కౌశలం సర్వే లక్ష్యం మేరకు ఇంకా పూర్తి కాలేదని దీనిపై ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం జీఎస్టీ క్యాంపెయిన్ నిర్వహించడానికి సంకల్పించడం జరిగిందని, ఆయా శాఖలలో జీఎస్టీ మార్పులను ప్రచారంలో భాగంగా చెప్పాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన జీఎస్టీ క్యాంపెయిన్స్ ను గుర్తించాలని సూచించారు. ఆక్వాజోనైజేషన్ ప్రక్రియ చాలా వరకు పూర్తయిందని, సర్వేలో ఇంకా మిగిలి ఉన్న వాటిపై ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రతి చెరువుకు ఈ ఫిష్ నమోదు తప్పనిసరి అని, ఈ ప్రక్రియను పూర్తి చేయాలని మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. ఏపీ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ వెలేారే బోర్డ్ లో ఎన్ఆర్జిఎస్ వర్కర్స్ ను కూడా నమోదు చేయడానికి ప్రభుత్వం ఆదేశించిందని, వీరు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించకుండానే అప్లికేషన్ పూర్తిచేసి నమోదు కావచ్చని, ఎంపీడీవోలు ఈ విషయమై శ్రద్ధ పెట్టాలన్నారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మరణం లేక వైకల్యం కలిగితే భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనాలు వీరికి వర్తిస్తాయని, పిల్లల వివాహానికి, మట్టి ఖర్చులు కూడా నగదును అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి ఆధార్ కార్డు, జాబ్ కార్డ్, నామినేషన్ వివరాలను అందజేయాల్సి ఉంటుందన్నారు. పిఎం జె జె బి వై, పీ ఎం ఎస్ బి వై బ్యాంకు అకౌంట్లకు అనుసంధానంగా బీమా పథకాల్లో తక్కువ ప్రీమియం చెల్లించి అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు కుటుంబానికి ఆసరాగా నిచేలా పెద్ద మొత్తాన్ని పొందవచ్చు అని, ఈ బీమా పథకాల్లో ప్రతి ఒక్కరూ నమోదయి ప్రీమియం చెల్లించాలన్నారు. గుర్రపు డెక్క ద్వారా కంపోస్ట్ తయారీకి డ్వాక్రా మహిళలు జిల్లాలో భీమవరం, ఆకువీడు, పాలకోడేరులో యూనిట్లను ప్రారంభించి వినియోగం లోనికి తీసుకురావడం జరిగిందని, మండలానికి మూడు యూనిట్లు చొప్పున లక్ష్యంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, డిపిఓ ఎం.రామ్ నాథ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, సిపిఓ కె.శ్రీనివాసరావు, మత్స్య శాఖ ఏడి ఎల్ ఎల్ ఎన్ రాజు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఎంపీడీవోలు, ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు. .

# జిఎస్టి తగ్గింపుపై అక్టోబర్, 19వ తేదీ వరకు జిల్లాలో సూపర్ జీఎస్టీ...

### సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు

#### అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్




ఏలూరుచీఫ్ బ్యూరో, సెప్టెంబర్, 25 పల్లె వెలుగు జిఎస్టి తగ్గింపుతో ప్రతీ కటుంటుంబానికి ప్రతీ నెల ఎంత మేరకు ఆదా అవుతుందో తెలియజేసేందుకు సెప్టెంబర్, 26 నుండి అక్టోబర్, 19 వరకు జిల్లాలో "సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్" పేరుతో విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జీఎస్టీ 2.%ూ% కింద ప్రజలకు కలిగే లబ్ధిపై అవగాహన కార్యక్రమాల నిర్వహణపై జీఎస్టీ అధికారులతో కలిసి గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ది కలుగుతుందో ప్రతీ కుటుంబానికి తెలియజేయాలన్నారు. నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. మొదటివారం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులు ధరల పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి వస్తువులపై, విద్యా, పారిశ్రామిక సంబంధమైన వస్తువులపై, ద్విచక్ర, కార్లు వంటి వాహనాల పై ఒకొక్క వారం ఒకొక్క అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకోసం జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ సచివాలయ స్థాయిలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేయాలని, జీఎస్టీ ఛాంపియన్స్ గా ప్రభుత్వ సిబ్బందిని నియమించి జీఎస్టీ గతంలో ధరలకు ప్రస్తుత ధరలను సరిపోల్చి ప్రతీ కుటుంబానికి అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ప్రతీ వినియోగించే పాలు దగ్గరనుండి నిత్యావసర వస్తువులు, పుస్తకాలు, స్టేషనరీ, వాహనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, పరిశ్రమలలో ఉపయోగించే యంత్రాలు, ఔషదాలు, ఆరోగ్య భీమా ప్రీమియంలు ఏ మేరకు తగ్గాయి అనే విషయాన్నీ ప్రతీ ఒక్కరికీ తెలిసేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు "సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో సినీ హీరోయిన్ రితికా నాయక్ సందడి,

### -భారీగావచ్చిఅభిమానులు,

### -హ్యాపీ మొబైల్ షోరూంప్రారంభోత్సవం,






ఆత్మకూరు సెప్టెంబర్25 పల్లె వెలుగు ప్రముఖ తెలుగు సినీ హీరోయిన్.ఇటీవల విడుదలైన మిరాయి తెలుగు చలనచిత్ర హీరోయిన్ రితికా నాయక్ నంద్యాల జిల్లా ఆత్మకూరు లో సందడి చేసిందిప్రముఖ హ్యాపీ మొబైల్ షోరూంలో ప్రారంభోత్సవానికి హీరోయిన్ ఆత్మకూరు కు వచ్చారు హీరోయిన్ రాకతో కర్నూల్ గుంటూరుకు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి అభిమానులతో కిక్కిరిసింది. షోరూం ప్రారంభోత్సవానికి లోపలికి వెళ్లేందుకు అభిమానుల అతిత్సాహంతో లోపలికి వెళ్లేందుకు ఇబ్బందులకు గురైంది ఎట్టకేలకు జ్యోతి ప్రజ్వలన తో హ్యాపీ మొబైల్ అధినేత తో కలిసి స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందరరేగా, హీరోయిన్ మీడియాతోమాట్లాడుతూ, తెలుగు ప్రజలు తాను నటించిన సినిమాలను ఆదరించినందుకు క ృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని తెలుగు చిత్రాలలో నటించేందుకుఅవకాశాలు వచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు పట్టణాలలో బ్రాండెడ్ షోరూం లలో కొనుగోలు చేసిన అనుభూతి ఈపాంత ప్రజలకు కూడా కలగాలనే ఉద్దేశంతో ఈ తరహా షోరూంలనుప్రారంభిస్తున్నట్లు హ్యాపీ మొబైల్స్ అధినేత మీడియాతో పేర్కొన్నారు. అనంతరం అభిమానుల కోరిక మేరకు స్టేజిపై డీజే ముందు ఆమె ఫ్లైన్ కిస్సులు ఇస్తూ స్టెప్పులను వేసి అభిమానులు అలరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు,






# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : చైర్మన్ సుధాకర్ రెడ్డి.

### గాంధీ మెమోరియల్ హై స్కూల్ నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం.

నందికొట్కూరు సెప్టెంబర్ 25(పల్లె వెలుగు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవని, పట్టణ స్వఛతకు ప్రజలు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ దాస్ సుధాకర్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ మెమోరియల్ హైస్కూల్లో కమిషనర్ ఎస్ బేబీ ఆధ్వర్యంలో స్వఛతే హి సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఏక్ దిన్ .. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వఛతే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందరరేగా చైర్మన్ సుధాకర్ రెడ్డి కమిషనర్ ఎస్ బేబీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చెత్తాచెదారని తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉన్న భావిలో చెంత ఉన్న చెత్త చదరని ప్రొక్లైన్ ద్వారా తొలగింపు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో మొక్కలు నాటాలని, పరిసరాలను పరిశుభ్రంగా విధిగా బాధ్యతగా ప్రజలు మరవకూడదు అన్నారు. పట్టణ స్వఛతే కోసం అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్స్ మరియు సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కాత్యాయని దేవి అలంకారణలో వాసవి మాత..

వెలుగోడు సెప్టెంబర్ 25పల్లె వెలుగు :వెలుగోడు పట్టణం లో, వాసవి మాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందరరేగా, 4వ రోజైన శ్రీ కాత్యాయిని దేవి గా అలంకరించారు అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు, హోమాలు, సంగీత కార్యక్రమాలు, భక్తులకు

## కాళికామాత ఆలయం లో గాయత్రి దేవిగా అమ్మవారు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 25, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం విశ్వరూప నగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయం లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రధాన అర్చకులు విల్లునూరు చంద్రశేఖర్ ఆచారి, లోకేష్ ఆచారి లు అమ్మవారిని గాయత్రి దేవిగా అలంకరించారు. గాయత్రి దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వడ్ల రామభద్రయ్య ఆచారి ధర్మపత్ని జయలక్ష్మి, పి.బ్రహ్మయ్య ఆచారి ధర్మపత్ని దీప, సాయంత్రం ముత్తలూరు సురేష్ ఆచారి ధర్మపత్ని లక్ష్మీ ప్రసన్న (ప్లైవుడ్ షాప్) ఉభయ దారులుగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నంద్యాల నృత్య ప్రదర్శకులు కుమారి హేమ, శిష్య బృందం నృత్యప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫార్మసిస్ట్ డే రోజున ఫార్మసిస్ట్ ల అక్రమ అరెస్టులా!

### అక్రమ అరెస్టులను ఖండించిన ఫార్మసిస్ట్ సంక్షేమప్రజా ప్రతిభ సంఘం.



**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25.(పల్లె వెలుగు** వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా పి సి ఐ ఆఫీస్ హైదరాబాదులో నిరసన తెలిపేటందుకు వెళ్లిన ఫార్మసిస్టులందరినీ దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం ఉప అధ్యక్షుడు గుర్రపు నరేష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్టర్ నిరంకుశ పోకడలు పోతున్నాడని, ఫార్మసిస్టులు ప్రజా ఆరోగ్య రక్షకులని, ఔషధ వితరణ వ్యవస్థలో ప్రధాన పాత్రధారులు ఫార్మసిస్టు లేనని,వారిని నిర్లక్ష్యం చేస్తే ప్రజా ఆరోగ్యానికి ముప్పు వస్తుందని, ఈ సందర్భంగా అందువల్ల ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవాన్ని బహిష్కరణ చేస్తున్నామనిఅన్నారు.ఫార్మసీ కౌన్సిల్ ప్రెసిడెంట్ ను వెంటనే మార్చాలని డిమాండ్ చేశామన్నారు.ప్రాణాలను రక్షించేది మందులు అయితే వాటిని రక్షించేది ఫార్మసీలు అని అన్నారు. ఫార్మసి కౌన్సిల్ నిర్లక్ష్యం కారణంగా ఫార్మసిస్ట్ కానీ వ్యాపారవేత్తలు ఔషధ వితరణ చేస్తున్నారని,ఫార్మసీ కౌన్సిల్ నిర్లక్ష్యం వలన ఫార్మసిస్టు లే కాదు ప్రజల ప్రాణాలు కూడా ప్రమాదంలోకి వెళ్తున్నాయని , మా పోరాటం ప్రజల ఆరోగ్య భద్రత కోసం అని, అందుకే ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని బహిష్కరణ చేశామని అన్నారు. ఎక్కడ మందులు డిస్పెన్సివ్ ఉంటుందో అక్కడ ఫార్మసిస్ట్ ఉండాలని ప్రభుత్వం వ్యవస్థ అయినా ప్రైవేట్ వ్యవస్థ అయినా ఒక్కటేనని తెలిపారు, ఫార్మసీ కౌన్సిల్ రిజిస్టర్ ను తక్షణమే తొలగించాలని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు.

## భారీ వర్షాలతో ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి నది

**- ప్రజలు గోదావరి వరదలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

**- ఏటూరునాగారం ఏ.ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 పల్లె వెలుగు )** గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా, గోదావరి నది వరద ఉప్పొంగిన నేపథ్యంలో, తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై గల టేకులగూడెం వంతెన మూసివేయటంజరుతుందని,ఏటూరునాగారం ఏ ఎస్ పి శ్రీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్.తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏటూరునాగారం అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ప్రజలకు ప్రజలకుసూచించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, వాజెడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎగువ భాగం నుండి గోదావరి నదికి వరద ఉధృతి పెరిగినందున, తెలంగాణ మరియు చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై,పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం శివారులో గల రేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తున్నందున, వరద ఉధృతి తగ్గేవరకు వంతనపై ప్రయాణాలను నిషేధిస్తున్నామని, వంతెన ముఖ ద్వారం వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కావునా సరిహద్దు గ్రామాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే, పోలీసు శాఖ సహాయం తీసుకోవాలని సూచించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఒకవేళ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని ఏ ఎస్ పి సూచించారు.

## వాజేడు లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం

### స్తంభించిన జనజీవనం. - గ్రామాల రోడ్లు జలమాయం



**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 ( పల్లె వెలుగు** ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుం డటంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అనేక వాగులు, వంకలు రికార్డు స్థాయిలో పొంగి ప్రవహిస్తున్నాయి. విరామం లేకుండా ఏకతాటిగా కురుస్తున్న భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. మండల కేంద్రంలో అనేక దుకాణాలు కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్నాయి. ఇళ్లలోంచి బయటికి రావాలంటేనే ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక చోట్ల భీకర గాలులు కారణంగా, భారీ వృక్షాలు సైతం నేలకొరుగుతున్నాఇ. వెంకటాపురం జిసిసి రోడ్డులోద శాబ్దాల కాలంగా పూజలు అందుకుంటున్న ఎర్రమ్మ తల్లి చెట్టు, పక్కనే ఉన్న జిసిసి గోదాం పైకి వేళ్ళతో సహా ఒరిగిపోయింది. గ్రామంలో మొక్కుబడులు చెల్లించే ఎర్రమ్మ తల్లి చెట్టు పడిపోవటంతో, అనేకమంది భక్తులు కంటతడి పెట్టారు. మండల కేంద్రంలోని పాత గ్రామీణ బ్యాంక్ హెచ్.పీ గ్యాస్ ఎదురుగా రహదారి ప్రక్కన భారీమర్రి చెట్టు కొమ్మలు విరిగి పడటంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో, చెట్ల కొమ్మలను వర్షాలు సైతం లెక్కచేయకుండా,పంచాయతీ కార్మికులు మర రంపాలతో కోసి,ట్రాఫిక్ పునరుద్ధరించారు. ప్రయాణాలు సైతం వాయిదా వేసుకోవటంతో, ప్రయాణికులు లేక వెంకటాపురం బస్టాండు వెలవెల పోయింది. భారీ వర్షానికి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.






# మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధిలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు...

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి పల్లె వెలుగు 25:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినాయక్ నగర్ డివిజన్ లోని మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలత, పరశురాం రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి కై చేపట్టిన అనేక ప్రాధాన్యమైన అభివృద్ధి పనుల గురించి ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా మల్కాజ్గిరి చక్రబంధం నుంచి విముక్తి లక్ష్యంగా పెద్ద మొత్తంలో నిధులు రాబట్టి, అనేక ప్రాజెక్టులకు అనుమతులు పొందిన విషయాలను తెలియజేశారు.

**ముఖ్య అభివృద్ధి పనులు:** వాజ్పేయి నగర్ ఆర్ యు బి (అండర్పాస్): రూ.74.47 కోట్లు ఇందులో జలమండలికి రూ.10 కోట్లు భూముల యాక్విజిషన్‌కు రూ.8 కోట్లు

విద్యుత్ శాఖకు రూ.3 కోట్లు సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ: రూ.85 లక్షలు

**నిర్మాణ లక్షణాలు:** వెడల్పు 9 మీటర్లు, ఎత్తు 5 మీటర్లు, పొడవు 103 మీటర్లు ఆర్.కే.పురం ఫ్లైఓవర్: రూ.210 కోట్లు, ఆర్.యు.బి: రూ.35 కోట్లు ఏఓసి రోడ్లు అభివృద్ధి: రూ.464 కోట్లు భూమి మార్పిడి (ల్యాండ్ స్వాప్): రూ.442 కోట్లు

తుర్కపల్లి ఆర్ యు బి: రూ.5 కోట్లు జనప్రియ ఆర్ యు బి : రూ.6.6 కోట్లు గౌతమ్ నగర్ ఆర్ యు బి: రూ.28 కోట్లు గౌతమ్ నగర్ 5 ఎం ఎల్ డి రిజర్వాయర్: రూ.14.95 కోట్లు సఫిల్గూడ యూపీహెచ్సీ:500 గజాల ప్రభుత్వ స్థలం రూ.1.43 కోట్లు మంజూరు

జిల్లా కోర్టు భవనం నిర్మాణం: రూ.42 కోట్లు

**అల్వాల్ ఫైర్ స్టేషన్:** గుంటల ప్రభుత్వ భూమి కేటాయింపు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో ఆమోదం కోసం కృషి డిగ్రీ కాలేజ్ మౌలిక వసతులకు రూ.2 కోట్లు మంజూరు జిల్లా కలెక్టర్ మను చౌదరి సహకారంతో

**విద్యుత్ శాఖ అభివృద్ధి పనులు:** రూ.42 కోట్లు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సింగిల్ ఫేస్ టు త్రీ ఫేస్ మార్పిడి

**జిహెచ్ఎంసి ద్వారా:** అనేక సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు నిర్మాణం ఈ అన్ని అభివృద్ధి కార్యక్రమాల సాధనలో మద్దతుగా ఉన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కి, జిహెచ్ఎంసి, రైల్వే శాఖ, విద్యుత్ శాఖ, పలు శాఖల అధికారులకు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, నాయకులు, సీనియర్ నాయకులు, సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఏకే మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జెఎసి వెంకన్న, జీకే హనుమంతురావు, రాము యాదవ్, చిన్న యాదవ్, ఉస్మాన్, శివ గౌడ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, మహిళలు ఈ సమావేశంలో హాజరయ్యారు.

# తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

### బహిరంగ వివరణకు సిద్ధం రామకృష్ణ యాదవ్




**కర్నూలు పల్లె వెలుగు** ..మా పై అసత్య ప్రచారాన్ని ఆపాలి" అని మామీదాలపాడు బాలాజీ నగర్ వాసి రామకృష? యాదవ్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందరరేగా రామకృష? యాదవ్ మాట్లాడుతూ...తన సొంతంగా ఉన్న కర్నూల్ మండల పరిధిలో 130/3%ఖీ% సర్వే నంబరు భూమి (మొత్తం 1.50 సెంట్లు) పై 2019లో లాండ్రీ వారికి రిజిస్టర్ లీజు ఇచ్చి, ఆ స్థలంలో షెడ్లు నిర్మించి బాడుగకు ఇచ్చినట్లు తెలిపారు. రెండు బోరెలు, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసి, ఆ భూమి రెవెన్యూ రికార్డులో వక్ఫ్ బోర్డుగా నమోదైందని వివరించారు.అయితే ఆ స్థలాన్ని గుంటూరు వాసులకు బాడుగకు ఇచ్చానని, షెడ్లు తాను కట్టలేదని వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన ఖండించారు. ఈ నేపథ్యంలో పరువు నష్టం దావా, క్రిమినల్ చర్యలకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరించారు.శాంతకుమారి ఫిర్యాదులుశాంతకుమారి %డ% ఇతరులు ఈ ప్లాట్లు తమవేనని, అక్రమ లేఅవుట్ అని పలు సార్లు మున్సిపాలిటీకి ఫిర్యాదులు చేసినా, అధికారులు ఎండార్స్‌మెంట్లు ఇచ్చి తిరస్కరించారని ఆయన తెలిపారు. 61, 62 ప్లాట్లపై ఉన్న డాక్యుమెంట్ 65/1985 ప్రకారం ఆ భూమి వెంకట శివప్రసాదు సొంతమని, సుంకన్న అమ్మారన్న భూమి వేరే ప్రదేశంలో ఉందని రామకృష? యాదవ్ స్పష్టం చేశారు. కాబట్టి శాంతకుమారికి ఎటువంటి పరిహారం చెల్లించే ప్రశ్నే లేదన్నారు.కోర్టు కేసులుఈ వివాదంపై ఇప్పటికే పలు కేసులు నడుస్తున్నాయని చెప్పారు"శాంతమ్మపై కూడా ఇంజక్షన్ ఆర్డర్ ఉంది. అయినప్పటికీ ఆమె నిరాధార ఆరోపణలతో మమ్మల్ని వేధిస్తోంది" అని ఆయన వాపోయారు. ఏపీ మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు.ఈ విషయం గురించి తాను ఏపీ మానవ హక్కుల సంఘానికి కూడా ఫిర్యాదు చేసినట్లు, దాని కాపీని జతచేశానని రామకృష? యాదవ్ తెలిపారు.

## శ్రీ బాలా త్రిపురసుందరి దేవి గా అమ్మవారు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 25,పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీ బాలా త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని శ్రీ బాలా త్రిపురసుందరి దేవి గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరీష్ బాబు, మాజీ అధ్యక్షులు గుండా శివరామయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవి ప్రకాష్, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు నిచ్చెన మెట్ల రామయ్య, గుండా నాగ ప్రదీప్, శివచరణ్, కార్యదర్శి గోవిందరాజులు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, పోలేపల్లి సత్యనారాయణ, మాడిశెట్టి శ్రీనివాసులు గాదంశెట్టి గణేష్, , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.



# గ్రామ ప్రజలకు బ్రిడ్జితో సమస్యలు తీరనున్నాయి.

### నంద్యాల టిడిపి నాయకులుశివానందరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కృషితో వంతెన మంజూరుకు అడుగులు,





**పాములపాడు,-: సెప్టెంబర్ 25 పల్లె వెలుగు :-** నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి వెళ్లాలంటే గ్రామ ప్రజలకు తీరని కష్టం వాటిల్లిందని ఇంకెన్నాళ్లు ఈ కష్టాలు అనే పత్రికలకథనానికి అధికారులు స్పందించారు. ఆరు కోట్ల 30 లక్షల చీఫ్ ఇంజనీర్ ను కలిసి ఇస్కాల బ్రిడ్జి మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించి చీఫ్ ఇంజనీర్ ఫైల్ మీద సంతకం చేసి ప్రభుత్వానికి అతి త్వరలో పంపిస్తామన్నారు. భవనాసి వంతెన కు నిధులు మంజూరయ్యాయి. నంద్యాల జిల్లా పార్లమెంట్ ఇన్చార్జి శివానందరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కృషితో వంతెన మంజూరుకు కారణమని అన్నారు. గత రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు భవనాసి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచి పోయాయి. గ్రామానికి ఒక్క బస్సు, ఆటో కూడా వెళ్లలేని పరిస్థితిలో గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్న తరుణంలో గ్రామ ప్రజలకు తీపి కబురు వచ్చింది. ద్విచక్ర వాహనం పైనే వెళ్లాల్సి ఉంటుంది. ఈ గ్రామంలో 370 కుటుం బాలు జీవనం సాగిస్తున్నా భవనాసి వాగు వర్షాకాలంలో ఈకాల్వలో వాగు పొంగి పొర్లుతూ ఎప్పటికీ నీరు ప్రవహిస్తుండటం వల్ల మండలానికి వెళ్లాలంటే ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే దేవుడిపైనే భారం వేసి బతుకాల్సిన పరిస్థితి ఉంది. ఇస్కాల గ్రామానికి వెళ్లాలంటే చెలిమిళ్ళ గ్రామం వైపున చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు తీరని ఉన్నాయి. వర్షాకాలంలో వరద నీటితో భవనాసి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో గుడిలో పూజలు చేయడానికి ఇబ్బందికరంగా ఉండేది. ఇప్పుడు గ్రామ ప్రజలకు వీటితో సమస్యలు తీరని ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ఏరువ నాగలక్ష్మి రెడ్డి, కురువ లింగస్వామి, ఏర్వ శ్రీనివాసరెడ్డి, ఎం చిన్న స్వామన్న జి సంజీవ, టి శివన్న బి పెద్దన్న, ఎన్ చిన్న పకీరయ్య, ఎం రాముడు, ఎన్ రమణయ్య తదితరులు కలవడం జరిగింది.

## ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు :నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు



**విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల బంధోబస్త్ ను నిరంతరం కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిస్తూ బందోబస్త్ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్న పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ద్వారా సమస్యను గుర్తించిన వెంటనే అక్కడకు వెళ్లి సమస్యను క్లియర్ చేసిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఉత్సవాలు మొదలైన మొదటి రోజు నుండి డ్రోన్, సి.సి.కెమెరాల ద్వారా కామాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగు ఆదేశాలను జారిచేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ రోజు టోల్ గేట్ వద్ద వాహనాలు ఎక్కువగా ఆగి ఉండటాన్ని గమనించిన పోలీస్ కమీషనర్ వెంటనే అక్కడకు వెళ్లి ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించడం జరిగింది.అనంతరం ఘాట్ రోడ్డు వద్ద ఉన్న డ్యూటీ పోయింట్ ని పరిశీలించి సిబ్బందిని భక్తులపట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్త్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ క్రమంలో క్యులైన్లలో వేచి ఉన్న భక్తులతో మాట్లాడి ఏమైనా ఇబ్బంది పడితే వెంటనే మీ దగ్గర లోని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మీ అభిప్రాయాన్ని తెలిజీయాలి అని ఆ సమస్యను కమాండ్ కంట్రోల్ నందు పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా ఆ ఇబ్బందులపై త్వరితగతిన చర్యలు చెప్పట్టడం జరుగుతుంది అన్నారు.

## తుది దశకు చేరుకున్న గొల్లపూడి ఎగ్జిబిషన్..

### ఈనెల 27న బాలకృష్ణచేతుల మీదుగా ప్రారంభోత్సవం..



**విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** గొల్లపూడి సమీపంలోని మైదానంలో ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎటువంటి లోపాలు లేకుండా అన్ని విభాగాలను సమన్వయంతో పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాళ్లు, విద్యుత్, భద్రత, పార్కింగ్, ప్రజా సౌకర్యాలపై నిర్వాహకుల నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకున్న ఎంపీ కేశినేని శివనాథ్, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా సన్నాహాలు చేయాలని సూచించారు.



పార్కింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.ఈనెల 27వ తేదీ శనివారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష? ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. బాలకృష? రాక సందరరేగా ఎటువంటి లోపం లేకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా సూచించారు.అంతేకాకుండా శ్రేయస్ మీడియా అధినేత శ్రీనివాస్‌తో ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాట్లపై సమీక్ష చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, కుటుంబాలతో వచ్చే సందర్శకులకు వినోదాత్మకంగా, ఆకర్షణీయంగా ఉండేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విజయవాడ ప్రజలకు ఈ ఎగ్జిబిషన్ ఒక విశేష అనుభూతిని కలిగించేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఎగ్జిబిషన్ విజయవాడలో సాంస్కృతిక, వినోద వేదికగా నిలవనుంది. కుటుంబాలు, యువత, పిల్లలకు ప్రత్యేక ఆకర్షణలతో ఈ ప్రదర్శన విజయవాడ ప్రజలకు చిరస్మరణీయ అనుభవాన్ని అందించబోతోంది.. అని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గొల్లపూడి అధ్యక్షుడు నూతలపాటి నారద, బిజెపి మైలవరం నియోజకవర్గం ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లమూడి చలపతిరావు, టిడిపి లీగల్ సెల్ నాయకులు యెర్నేని వేదవ్యాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కుష్మాండ దుర్గాదేవి అలంకారంలో వాసవి మాత,



**ఆత్మకూరు సెప్టెంబర్25 పల్లె వెలుగు** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ కుష్మాండ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు, అశ్వయుజ శుద్ధ చవితి గురువారం ఉదయం నుంచి అమ్మవారికి రుద్రాభిషేకం పూజలు కుంకుమార్చన గణపతి హెూమం, శ్రీ చంద్ర ఘ%శీ%టా పశు పదపశు పధ హెూమం, దుర్గా హెూమం, శ్రీ సూక్తి హెూమాలతో పాటు ప్రత్యేక పూజలు జరిగాయి, రాత్రి అమ్మవారికి శ్రీ కుష్మాండ దుర్గాదేవి అలంకారం అలంకార పూజలు అలంకార దర్శనాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గా వించారు,

# సింహ వాహనంపై కూష్మాండ దుర్గగా దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు





## ఆశేష జన వాహిని నడుమ వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

## నేడు స్కందమాత దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు

**మహానంది సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 4వ రోజు సింహ వాహనంపై కూష్మాండ దుర్గగా దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు మాట్లాడుతూ దుర్గామాత నాల్గవ స్వరూపం కూష్మాండం. దరహాసం చేస్తూ బ్రహ్మాండాన్ని అవలీలగా స ృష్టిస్తుంది. కాబట్టి ఈ పేరు వచ్చిందన్నారు. ఈమె సర్వమండలాంతర్వర్తిని. సూర్య మండలంలోని శక్తి సామర్థ్యాలు ఈ తల్లికే ఉన్నాయి. ఈమె ఎనిమిది భుజాలతో ఉంటుంది. తన ఏడు చేతుల్లోనూ కమండలం, ధనుస్సు, బాణం, కమలం, అమ ృతకలశం, చక్రం, గద ధరిస్తుంది. ఎనిమిదవ చేతిలో సర్వసిద్ధులనూ, నిధులనూ ప్రసాదించే జపమాలను ధరించి సింహవాహనం అధిష్టిస్తుందన్నారు. సంస్క ృతంలో కూష్మాండం అంటే గుమ్మడికాయ. ఈమెకు గుమ్మడికాయ అంటే ఎంతో ఇష్టం. ఈ దేవిని ఉపాసిస్తే మనసు అనాహతచక్రంలో స్థిరంగా ఉంటుంది. ఉపాసకులకు ఆయురారోగ్యాలను ప్రసాదించటమేగాక, వారి కష్టాలను కూడా పోగొడుతుందన్నారు. శ్రీ కామేశ్వరి అమ్మవారు మూలమూర్తి శ్రీ రాజరాజేశ్వరి దేవిగా కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా వేదపండితులు,అర్చకులు తెల్లవారుజామునే అభిషేకార్చన పూజలు,మహా మంగళహారతులు, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. ప్రత్యేక యాగశాలలో వేదపండితులు, రుత్వికులు,అర్చకులు ప్రత్యేక పూజలు,హెూమాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ కామేశ్వరి అమ్మవారిని సింహ వాహనంపై కూష్మాండ దుర్గగా దుర్గగా కొలువుదీర్చి వేదపండితులు వేద మంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ,అష్టవిధ మహా మంగళహారతులు వైభవంగా నిర్వహించారు. అనంతరం సింహ వాహనంపై కూష్మాండ దుర్గగా అమ్మవారిని ఆశీనులు గావించి విశేష పూజలు నిర్వహించి అశేష జనవాహిని నడుమ కనుల పండువగా గామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది,పూజా దాతలు పాల్గొన్నారు.







## పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ తిరుపతి సాధ్యం.

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**




**తిరుపతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** పరిసరాల పరిశుభ్రతతో స్వఛ్ఛ తిరుపతి సాధ్యమని ఆ దిశగా ప్రజలందరూ అడుగులు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వఛతే హి సేవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం మహిళా విశ్వవిద్యాలయం, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో శ్రమదానం నిర్వహించారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వఛతే హి సేవను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని తెలిపారు. దేశ ప్రధాని మోడీ జన్మదినం నుంచి మహాత్మా గాంధీ జయంతి వరకు దేశ వ్యాప్తంగా "స్వఛతే హి సేవ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో భాగస్వామ్యం అయ్యి పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని అందరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక ృష?, మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమా, డిప్యూటీ కమిషనర్ అమరయ్య లు మాట్లాడుతూ మన ఇళ్లే కాకుండా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో ఈ మార్పు తెస్తే త్వరగా ప్రజల్లో అవగాహన వస్తుందని తెలిపారు. 14 రోజులు పాటు స్వఛతే హి సేవ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ భాగస్వాములు అయ్యి స్వఛ్ఛ తిరుపతి సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, రజక కార్పొరేషన్ మెంబర్ కరాటే చంద్ర, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మహిళా విశ్వవిద్యాలయం రిజిస్టర్ రజనీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, విశ్వవిద్యాలయం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి రాధాక ృష్ణను కలిసిన సీఎం చంద్రబాబు నాయుడు



**తిరుపతి చీప్ బ్యూరో సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** తిరుమల శ్రీవారి దర్శనాంతరం భారత ఉపరాష్ట్రపతి రాధాక ృష?న్ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కలిశారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో మహాలక్ష్మి అమ్మవారు.

**స్వామి అమ్మవార్ల గరుడ సేవ.**

**స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్ర వేడుకలు.**





**బేతంచెర్ల సెప్టెంబర్ 25 ( పల్లె వెలుగు** శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం నందు నిర్వహించబడుతున్న దసరా ఉత్సవాలు -2025 లో భాగంగా మూడవ రోజు గురువారం నాడు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. గురువారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్ర మైన స్వాతి నక్షత్ర వేడుకలు కూడా నిర్వహించారు, ఈ సందఠరేగా శ్రీదేవి, భూదేవి సహిత మద్దులేటి నరసింహ స్వామివారిని దేవస్థాన వీధులగుండా,గరుడ వాహన సేవ నిర్వహించడం జరిగింది. ఉప కమిషనర్ %ు% ఆలయ కార్య నిర్వహణ అధికారి డి. రామాంజనేయులు ఆధ్వర్యంలో,అర్చక స్వాముల వేద మంత్రోఛరేణములతో, మేళ తాళలతో స్వామి, అమ్మవార్ల గరుడ వాహన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులు కన్నుల పండువగా కార్యక్రమాలను తిలకించారు.





## మాజీ మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధి కనపడుట లేదా? - చైర్మన్.



### చేతనైతే పెండింగ్ లో ఉన్న విద్యాలయాలను పూర్తి చేయండి- మురళీ కృష్ణ

### మాజీ మంత్రి బుగ్గనను విమర్శించే స్థాయి మీకున్నదా?.

### వైసిపి మండల కన్వీనర్.

**బేతంచెర్ల సెప్టెంబర్ 25 (పల్లె వెలుగు .** రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ని విమర్శించే స్థాయి బేతంచర్ల మండలం లో కనీసం వార్డు మెంబర్ కూడా కానీ వారికి అర్హత ఉందా, డోన్ నియోజకవర్గం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఐదు సంవత్సరాల మంత్రి పదవిలో చేసిన అభివ ృద్ధి టిడిపి నాయకులకు కళ్ళకు కనపడలేదా? అని వైసిపి జిల్లా కార్యదర్శి పి.మురళీక ృష?, పట్టణ కన్వీనర్ పిట్టల షేక్ జాకీర్ హుసేన్ ప్రశ్నించారు. గురువారం నాడు స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బేతంచెర్ల నగర పంచాయతి చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, జిల్లా కార్యదర్శి మురళీక ృష?, బేతంచెర్ల మండల కన్వీనర్,కె. తిరుమలేశ్వర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ,గొర్మాను కొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు గూని నాగరాజు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో యూరియా విషయంలో రైతులను పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు, ఉన్న టిడిపి నాయకులు ఎంత వేధిస్తున్నారో, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని వారన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి టిడిపి నాయకులు యూరియా పంపిణీ చేసే విషయంలో, టిడిపి నాయకులే ఒకరికొకరు దాడి చేసుకొని,మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పైన అనవసరమైన మాటలు మాట్లాడితే సహించేది లేదని గోరుమాను కొండ సర్పంచ్ కోడి వెంకటేశ్వర్లు, వైసీపీ మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ మాట్లాడుతూ కొలుములపల్లె గ్రామ పరిధిలో మాకు, మా బంధువులకు, దాదాపు 30 ఎకరాలు పైనే సాగు భూమి ఉంది. అయితే ఒక్క యూరియా బస్తా కూడా ఇవ్వకపోగా, యూరియా పంపిణీ విషయంలో అవసరమైన రైతులకు యూరియా పంపిణీ చేయకుండా, జాప్యం చేస్తుంది టిడిపి వర్గం కాదా అని వారన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏ చిన్న సమస్య వచ్చినా, కనీసం భార్యాభర్తల కుటుంబ సమస్యలు వచ్చినా, స్థానిక టిడిపి నాయకులు కల్పించుకొని భార్యకు భర్తకు విడాకులు ఇప్పించే స్థాయికి రాజకీయం చేస్తోంది మీరు కాదా అని ప్రశ్నించారు. గొర్మానుకొండ సమీపంలో ఉన్నటువంటి ఐటిఐ, ఎంఎస్ఎంఈ విద్యాలయాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థుల విద్య కు చేయూత నివ్వాలని వారు సూచించారు. కాలేజీలు ప్రారంభమై సంవత్సరాలు గడుస్తున్నా, శేషారెడ్డి పాఠశాల ప్రాంగణంలోని పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీలు ఎందుకు నడుస్తున్నాయి అని వారు ప్రశ్నించారు. మీకు చేతనైతే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి పెండింగ్లో ఉన్న విద్యాలయాలను పూర్తి చేయించాలని హితవు పలికారు. మాజీ మంత్రి బుగ్గన పై అనవసరంగా నోరు జారితే సరైన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని వారన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ముస్లిం మైనార్టీ వెలేఠ్ సంఘం మాజీ చైర్మన్ ముర్తుజా వలి, సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, గూని నాగేశ్వరరావు చిన్న ఎద్దులన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో చెత్త చెదారం తొలగింపు

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనర్ పి కిషోర్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెప్మా పొదుపు సంఘాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యాలయావరణంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందఠరేగా కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.




## శోభాయమానంగా విజయదశమి ఉత్సవాలు.

**వివిధ అలంకారాల్లో దర్శనమిస్తున్న ఆదిపరాశక్తి.**

**ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం వద్ద దసరా వేడుకలు.**

**కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'విజయనర్తనం' నదుల అనుసంధానం వద్ద ఆధ్యాత్మికత.**

**చూపరులను విశేషంగా ఆకట్టుకున్న నృత్యప్రదర్శన.**

**పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**

**ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లిచీఫ్ బ్యూరో , సెప్టెంబర్ 25 పల్లె వెలుగు** చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'విజయనర్తనం' పేరుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో విజయదశమి ఉత్సవాలు శోభాయమానంగా నిర్వహిస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ పేర్కొన్నారు. క ృష? గోదావరి నదుల అనుసంధానం ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద 'విజయనర్తనం' ఉత్సవాల్లో భాగంగా 300 మంది కళాకారులతో ప్రత్యేక న ృత్యప్రదర్శనను గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందఠరేగా ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలను ఇక్కడ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పవిత్ర సంగమంకు పూర్వ వైభవం తెచ్చేదిశగా క ృషి చేసినట్లు వెల్లడించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తి గీతాలకు న ృత్యం చేసి అలంరించిన మహా బ ృందం కళాకారులను, కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గాన్ని అభినందించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com